


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి : 05 సంచిక : 141 పేజీలు : 8

గురువారం 30-10-2025 వెల : 5/-

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






# బండ్లగూడ బాగోతం

## ఇదిగో దొంగలంటే..

## ఋతురాగాలు తీస్తున్నారు..!

- రికార్డులన్నీ బూటకం.. ఆర్డీఓ సంచలన నివేదిక!
- దొంగలకే తాళాలిచ్చిన వైనం.. వ్యవస్థల పునాదులపై ప్రశ్న
- 'స్వాతంత్ర్య యోధుడు' కోటా బూటకం.. ఆధారాలే లేవు
- పాత అధికారుల పాపం.. రికార్డుల తారుమారు
- ప్రజాధనం దోపిడీపై కుండబద్దలు కొట్టినా.. నిమ్మకు నీరెత్తని కలెక్టరేట్
- నెల రోజులుగా 'ఋతురాగాలు సీరియల్'లా సాగుతున్న దర్యాప్తు

వ్యవస్థల పునాదులనే ప్రశ్నిస్తున్న బండ్లగూడ బాగోతం,ఇది కేవలం ఒక భూ అక్రమానికి సంబంధించి ప్రజా ప్రశ్న అందిస్తున్న వరుస కథనాలలోని వార్తా కథనం కాదు. ప్రజాధనాన్ని రక్షించాల్సిన ప్రభుత్వ వ్యవస్థలే.. 'దొంగలకే తాళాలు ఇచ్చినట్లు' వ్యవహరిస్తున్న తీరుకు ఇది నిలువుటద్దం. బండ్లగూడలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుంటే, ప్రముఖ పత్రిక ప్రతినిధి సామాజిక బాధ్యతతో చేసిన ఫిర్యాదుపై కీసర ఆర్డీఓ జరిపిన విచారణ, ఆయన సమర్పించిన నివేదిక సంచలనం సృష్టిస్తోంది. ఒక కింది స్థాయి అధికారి 'ఇదిగో దొంగ' అని ఆధారాలతో సహా నివేదిస్తే.. ఉన్నతాధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా 'ఋతురాగాలు సీరియల్' లా సాగదీయడం వెనుక ఉన్న మతలబు ఏమిటి.? ఈ నివేదిక, ఆ తర్వాత జరుగుతున్న జాప్యం.. రెండింటినీ ప్రజల ముందు ఉంచడమే ఈ కథనం ముఖ్య ఉద్దేశ్యం.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)

ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికారులే 'ఎంగిల్ మెతులకు ఆశపడి' అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలకు బలం చేకూరుస్తూ, బండ్లగూడ భూ అక్రమాలపై కీసర ఆర్డీఓ సమర్పించిన నివేదిక ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. ఉప్పల్ మండలం, బండ్లగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 36/5లో జరిగిన అక్రమాలపై ఓ ప్రముఖ పత్రిక బ్యూరో ప్రతినిధి చేసిన ఫిర్యాదు, 'ప్రజాధనం దోపిడీ' శీర్షికన వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ నివేదిక కోరారు. దీనిపై విచారణ జరిపిన కీసర ఆర్డీఓ, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా నిర్భయంగా వ్యవహరించి, అసలు నిజాన్ని నివేదిక రూపంలో బయటపెట్టారు.

**ఆర్డీఓ నివేదికలో సంచలన నిజాలు**

కీసర ఆర్డీఓ తన లేఖ నెం. బి/577/2025, తేది: 18.09.2025 ద్వారా జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలోని ముఖ్యాంశాలు:

ఆధారాలే లేవు: బండ్లగూడ సర్వే నెం. 36/5 లోని 10 ఎకరాల భూమి రాచకొండ కనకయ్య పేరు మీద 1987-88 పహాణీలో నమోదైంది. అయితే, ఈ కేటాయింపునకు సంబంధించి తహసీల్ కార్యాలయంలో గానీ, ఆర్డీఓ కార్యాలయంలో గానీ ఎలాంటి ఫైళ్లు, ఆధారాలు లేవని ఆర్డీఓ స్పష్టం చేశారు.

**రికార్డుల తారుమారు:** 1987-88 నాటి ఒరిజినల్ పహాణీని పరిశీలిస్తే, సర్వే నెం. 36/5 వద్ద రాత మిగతా సర్వే నెంబర్ల రాతకు భిన్నంగా, రెండు రకాల చేతి రాతలు ఉన్నట్లు గుర్తించారు. ఇది స్పష్టంగా రికార్డుల తారుమారుని సూచిస్తుందని నివేదిక పేర్కొంది.

**'స్వాతంత్ర్య యోధుడు' కోటా బూటకం:** రాచకొండ కనకయ్యను స్వాతంత్ర్య సమరయోధుడు లేదా రాజకీయ బాధితుడు కోటాలో ఈ భూమిని కేటాయించినట్లు ఎలాంటి ఆధారాలు లేవు. కేవలం ఆయన పేరును 1987-88 పహాణీలలో చేర్చి, దాని ఆధారంగా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు.

**పాత అధికారుల పాపం:** గతంలో పనిచేసిన తహసీల్దార్, ఆర్డీఓలు ఎలాంటి రికార్డులు లేకపోయినా, క్రాస్ వెరిఫికేషన్ చేసుకోకుండా ఎన్ఓసి కోసం సిఫార్సు చేస్తూ అస్పష్టమైన నివేదికలు పంపినట్లు ఆర్డీఓ తన నివేదికలో తేల్చిచెప్పారు.


ఎం.వి రెడ్డి


వి. లచ్చిరెడ్డి



డి. భాస్కర్ రెడ్డి

**చర్యల్లో 'ఋతురాగాల' సాగదీత**

ఆర్డీఓ ఇంత స్పష్టంగా, "ఇదిగో దొంగ" అని ఆధారాలతో సహా నివేదిక ఇచ్చి నెల రోజులు దాటినా (సెప్టెంబర్ 18, 2025న నివేదిక ఇచ్చారు), జిల్లా కలెక్టర్ కార్యాలయం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడవలసిన ఉన్నతాధికారులు, ఈ దర్యాప్తు ప్రక్రియను 'ఋతురాగాలు సీరియల్' లా కొనసాగిస్తూ కాలయాపన చేయడం అత్యంత బాధాకరం.

ఈ ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయడంలో కీలక పాత్ర వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం.

సామాజిక కార్యకర్తలు, వార్తాపత్రికలు అధికారుల బాధ్యతను గుర్తుచేస్తున్నా, వారు మాత్రం "చదవేస్తే ఉన్న మతి పోయినట్లు" వ్యవహరిస్తున్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాల్సిన ప్రజాధనాన్ని కాపాడటంలో ఇంత జాప్యం ఎందుకని, దీని వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.




# తెలంగాణపై మొంథా తుఫాను ప్రభావం

- వర్షాల జాగ్రత్తలపై అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- మొంథా ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్న సీఎం
- ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు. వరి కోతల సమయం కావడం పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండడం, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా

మిగతా 2లో

# తుఫాను బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

- నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం
- పంట నష్టంపై త్వరగా అంచనా వేసి ఆదుకుంటామని హామీ
- బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే



2

# రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు

- కీలక వ్యాఖ్యలు చేసిన అమిత్ షా



2లో

# రేవంత్ కేబినెట్ లోకి అజాహరుద్దీన్

- రేపే ప్రమాణ స్వీకారం.?
- మంత్రి వర్గ విస్తరణకు అధిష్ఠానం నుంచి అనుమతి!
- ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ఇంకా ఆమోదం తెలపని గవర్నర్
- అయినప్పటికీ మంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఏఐసీసీ ఆమోదం



2లో

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని సూచన



2లో

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 30 అక్టోబర్2025

# తుఫాను బాధితులకు సీఎం చంద్రబాబు పరామర్శ

అమరావతి (ప్రశ్న న్యూస్) మొంథా తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. క్షేత్రస్థాయిలో బాధితులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేశారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముందుగా అల్లవరం మండలం ఓడలరేవులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న తుఫాను బాధితులతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను విచారించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేల తక్షణ ఆర్థిక సాయంతో పాటు, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు తమకు అందాయని బాధితులు ముఖ్యమంత్రికి తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వారికి ధైర్యం చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా చంద్రబాబు తన కాన్వాయ్ వాహనం నుంచి దిగి ఓ ఇన్నోవా కారులో బాధితులకు వద్దకు వెళ్లారు. నిరాశ్రయులుగా మారిన వారి వద్దకు వెళ్లేందుకు ఆయన ప్రోటోకాల్ ను కూడా పక్కనపెట్టారు. ఈ పర్యటన అనంతరం అరగట్లపాలెం, బెండమూరులంక గ్రామాలకు వెళ్లి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. పొలాల్లోకి దిగి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. తుపాను కారణంగా జరిగిన నష్టం వివరాలను రైతులు ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, వీలైనంత త్వరగా పంట నష్టం అంచనాలను పూర్తి చేసి, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే చేపట్టారు. కోనసీమతో పాటు బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో తుపాను వల్ల జరిగిన పంట నష్టం తీవ్రతను గగనతలం నుంచి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

# రేవంత్ కేబినెట్ లోకి అజాహరుద్దీన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)అజాహరుద్దీన్ కు జాక్ పాట్ తగిలింది. మంత్రిగా అవకాశం దక్కింది. జూబ్లీహిల్స్ సీటు కోసం చివరి వరకు ప్రయత్నించిన అజార్ కు సీఎం రేవంత్ అనూహ్యంగా ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ కు సీటు కేటాయించారు. అయితే, పార్టీ హైకమాండ్ వద్ద అజాహరుద్దీన్ కు ఇచ్చిన హామీ మేరకు మంత్రిగా కేబినెట్ లోకి తీసుకునేందుకు ముహూర్తం ఫిక్స్ అయింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, అక్కడి సమీకరణాల్లో భాగంగానే ఇప్పుడు అజాహరుద్దీన్ కు మంత్రి పదవి ఖరారు చేసినట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ నేత అజాహరుద్దీన్ కు మంత్రి పదవి ఖరారైంది. ఈ నెల 31న మంత్రిగా అజాహరుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు అధికారిక సమాచారం అందింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సీటు కోసం ఢిల్లీ కేంద్రం అజాహరుద్దీన్ చివరి వరకు ప్రయత్నించారు. అయితే, స్థానిక సమీకరణాల్లో భాగంగా బీసీ అభ్యర్థికి సీటు ఇవ్వాలని రేవంత్ పట్టు బట్టారు. ఎంఐఎం మద్దతు ద్వారా నియోజకవర్గంలో సామాజిక లెక్కలు కలిసి వస్తాయని అధిష్ఠానానికి వివరించారు. దీంతో ఆ సమయంలో అజాహరుద్దీన్ కు గవర్నర్ కోటా లో ఎమ్మెల్సీని చేసారు. అయినా అజాహరుద్దీన్ తనకు ఎమ్మెల్సీ విషయంలో కొన్ని సందేహాలు ఉన్నాయంటూ సుప్రీం కోర్టులో ఇద్దరు ఎమ్మెల్సీల విషయంలో చోటు చేసుకున్న పరిణామాలను ప్రస్తావించారు. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని నేరుగా రాహుల్ ను కోరారు.దీంతో పాటుగా రేవంత్ ప్రభుత్వంలో మైనార్టీ వర్గానికి మంత్రి పదవి లేకపోవటం పైన జూబ్లీహిల్స్ ప్రచారంలో బీఆర్ఎస్ ప్రధానంగా ప్రస్తావిస్తోంది. అదే విధంగా జూబ్లీహిల్స్ లో మైనార్టీ ఓటింగ్ అక్కడ గెలుపు ఓటమలను డిసైడ్ చేయటంలో కీలకంగా మారుతోంది. మారుతున్న లెక్కలతో పాటుగా సర్వే నివేదికల ఆధారంగా రేవంత్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైకమాండ్ సూచనలతో పాటుగా మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో భాగంగా అజాహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. దీంతో సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ తో అజార్ భేటీ అయ్యారు. మంత్రి పదవి పైన చర్చ జరిగింది. దీంతో అజాహరుద్దీన్ కు మైనార్టీ సంక్షేమంతో పాటుగా క్రీడల శాఖ అప్పగిస్తారని తెలుస్తోంది. ఇప్పుడు అజారుద్దీన్ మంత్రి కానుండటంతో ఇక రేవంత్ కేబినెట్ లో మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉంటాయి. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ లో పార్టీ తరపున ప్రచారం చేయనున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

### దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని సూచన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)రాష్ట్రంలో పాలన పడకేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం, మంత్రుల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని మండిపడ్డారు. రైతులు పండించిన ధాన్యం, పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతలకు బోనస్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువులు కూడా అందట్లేదని ఎరువుల కోసం లైన్‌లో నిలబడి రైతు చనిపోయిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రూ.73వేల కోట్లు రైతుబంధు రూపంలో రైతుల అకౌంట్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదైతే ఆ రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తులం బంగారం ఎక్కడ? అని నిలదీయండి**

రాష్ట్రంలోని నిరుద్యోగులను సీఎం రేవంత్ రెడ్డి నిట్టనిలువునా మోసం చేశారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేల ఉద్యోగాలు కూడా లేవని ఎద్దేవా చేశారు. దీనిపై మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని కానీ వారు కూడా ఒకరికి ఒకరు పొంతన లేని నెంబర్లు చెబుతున్నారంటూ సెటైర్లు వేశారు. యువతులకు స్కూటీ, మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పిందంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ పేరు చెప్పి, ఆ డబ్బులు పురుషుల నుంచి లాక్కుంటున్నారని గుర్తుచేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఆ ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా వేలాది ఇళ్లను నేలమట్టం చేసిందని ఆయన మండిపడ్డారు. పెద్దల ఇండ్ల జోలికి వెళ్లిన హైడ్రా పేదల ఇల్లు కనిపిస్తే కూల్చివేస్తోందంటూ మండిపడ్డారు. మంత్రులు జూబ్లీహిల్స్‌లో గల్లీ లీడర్లలా తిరుగుతూ, పాలనను పక్కన పెట్టేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు.

**బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

ఇకపోతే మున్నూరు కాపులకు కేసీఆర్ ఎంతో చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. మున్నూరు కాపులకు సముచిత గౌరవం, సముచిత ప్రాధాన్యం ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని తాము ముందే చెప్పినా ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందంటూ ఆగ్రహం వ్యకతం చేశారు. కనీసం ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలనైనా అమలు చేయాలని బీసీలకు ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి ఇప్పుడెందుకు ఇవ్వట్లేదో చెప్పాలని నిలదీశారు. బీసీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

**దొంగ ఓట్ల పట్ల అప్రమత్తంగా ఉండండి**

కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబితేనే వారిచ్చిన హామీలు అమలవుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలను నమ్మవద్దని హితవుపలికారు. రెండేళ్ల కిందట ఇలాంటి హామీలనే నమ్మి ప్రజలు మోసపోయారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ప్రజలకు డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. పైసలు ఇస్తే తీసుకొని ఓటు మాత్రం బీఆర్ఎస్‌కు వేయాలని సూచించారు. వారిచ్చే రెండు వేలు తీసుకొని మిగితా 58వేలు ఎప్పుడిస్తారని ప్రశ్నించాలంటూ ప్రజలకు సూచించారు. మరోవైపు దొంగ ఓట్లతో అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ 12, 13వేల దొంగ ఓట్లు సృష్టించినట్లు తెలుస్తోందని ప్రజలు స్వయంగా బూత్‌లకు వెళ్లి ఓటు వేసి వాళ్లకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఇది కారుకు బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలన్న ఆయన బీఆర్ఎస్‌ను గెలిపించి బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ - 51 మంది నక్సలైట్లు సరెండర్

ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయేందుకు మావోయిస్టులు వరుస కడుతున్నారు. పార్టీ అగ్రనేతలు సైతం ఒక్కొక్కరుగా అడవులు వదిలి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. తాజాగా బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. వారిలో 9మంది మహిళా సభ్యులు ఉన్నట్లు చెప్పారు. తాజాగా లొంగిపోయిన నక్సలైట్లు మావోయిస్టు పార్టీ కంపెనీ నంబర్ 1, 2 ,5 సభ్యులని ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. వీరిపై రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు చెప్పారు. మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యారని పేర్కొన్నారు. శాంతి, చర్చలు, అభివృద్ధి ద్వారా నక్సలిజాన్ని నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో హింసా మార్గాన్ని విడిచిపెట్టాలనే వారి నిర్ణయం మరో ముఖ్యమైన అడుగని ఆయన అన్నారు.

మరోవైపు ఈనెల 26న లొంగిపోయిన కాంకేర్ జిల్లాకు చెందిన 21మంది మావోయిస్టులను పోలీసులు బుధవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. వారిలో కేశ్ కాల్ డివిజన్ కార్యదర్శి ముకేశ్ సహా 13మంది మహిళా సభ్యులు, 8మంది పురుషులు ఉన్నారని బస్తర్ %×+% సుందర్ రాజ్ తెలిపారు. %ూఖ-47, ూూ=%, ఇన్సాస్‌సహా 18ఆయుధాలను అప్పగించి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. మావోయిస్టుల లొంగుబాటును స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా అడవుల్లో ఉన్న మావోయిస్టులు కూడా లొంగిపోవాలన్న బస్తర్ %×.+%, లేకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. హింస మార్గాన్ని




వీడి లొంగిపోయే మావోయిస్టులకు ఎర్ర తివాచితో స్వాగతం పలుకుతామని మిగిలిన వారందరూ లొంగిపోయేందుకు ఒకే ఒక చివరి అవకాశం ఉందని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాజ్యాంగ హక్కుల ప్రకారం అన్ని సౌకర్యాలు వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. ఫలితంగా మావోయిస్టులు కొత్త జీవితాన్ని ప్రారంభించుకోవాలని సూచించారు. లొంగిపోయిన మావోయిస్టులందరికీ పునరావస పథకాన్ని వర్తింపజేస్తామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో నక్సల్ రహిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి అన్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం 2025, నియాద్ నెల్లా నార్ పథకం మావోయిజం హింసాత్మక భావజాలంలో పాల్గొన్న యువతలో కొత్త ఆశను నింపాయని తెలిపారు. ఫలితంగా హింస మార్గాన్ని వదిలి, వారు ఇప్పుడు ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తున్నారని చెప్పారు.

కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న లొంగుబాటు అంతకుముందు మంగళవారం కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు ఎలియాస్ చంద్రన్న(64), తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ ఎలియాస్ ప్రభాత్(55) తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ కార్యక్రమంలో చంద్రన్నకు రూ.25 లక్షలు, ప్రభాత్‌కు రూ.20 లక్షల రివార్డును డీజీపీ అందించారు. ప్రస్తుతం చంద్రన్న కేంద్ర కమిటీ తరఫున తెలంగాణ రాష్ట్ర కమిటీకి మార్గనిర్దేశనం చేస్తుండగా, ప్రభాత్ కోల్‌బెల్ట్ కమిటీకి కార్యదర్శిగా, తెలంగాణ ప్రెస్‌టీం ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు.

# తెలంగాణపై మొంథా తుఫాను ప్రభావం

ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని సీఎం ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం సూచించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదు

పాట్నా (ప్రశ్న న్యూస్) బీహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు. బీహార్‌లోని దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ ప్రకటించింది. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే బీహార్ ఎన్నికలకు వెళతామని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తాజాగా, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా తేల్చి చెప్పారు.

కెనడాలో భారత వ్యాపారవేత్త దర్శన్ సింగ్ హత్య- బిష్ణోయ్ గ్యాంగ్ పనే

## దర్శన్ సింగ్ సహాసిని కాల్చి చంపిన బిష్ణోయ్ గ్యాంగ్- వ్యాపారవేత్త సొంతూరులో తీవ్ర విషాధం

లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కెనడాలో విధ్వంసం సృష్టిస్తూనే ఉంది. సోమవారం భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త దర్శన్ సింగ్ సహాసిని హత్య చేసింది, పంజాబీ గాయకుడి ఇంట్లో కాల్పులు జరిపింది తామేనని తాజాగా ఆ గ్యాంగ్ ప్రకటించింది. అమెరికాలోని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో కీలక సభ్యుడైన జగదీప్ సింగ్ అలియాస్ జగ్గాను రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేసిన ఒక రోజు తర్వాత ఈ రెండు ఘటనలు జరగడం గమనార్హం.దర్శన్ సింగ్ సహాసిని హత్య చేసింది తామేనని బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు గోల్డీ ధిల్లాన్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టాడు. "దర్శన్ పెద్ద స్థాయిలో మాదక ద్రవ్యాల వ్యాపారం చేశాడు. అయితే మేము డిమాండ్ చేసినంత డబ్బు అతను మాకు ఇవ్వలేదు. అందుకే అతనిని కాల్చి చంపాం" అని అందులో పేర్కొన్నాడు. పోలీసు రిపోర్టు ప్రకారం, సోమవారం ఉదయం బ్రిటీష్ కొలంబియాలోని అబోట్స్‌ఫోర్డులోని సొంత ఇంటి ముందే దర్శన్ సహాసిని కాల్చి చంపారు.దర్శన్ సింగ్ సహాసి పంజాబ్‌లోని రాజ్‌గఢ్ గ్రామానికి చెందినవారు. ఆయన 1991లో కెనడా వెళ్లారు. అక్కడే కనెమ్ అనే టెక్స్‌టైల్ రీసైక్లింగ్ కంపెనీ పెట్టి, వందల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించారు. అయినప్పటికీ ఎల్లప్పుడూ తన గ్రామానికి ఆర్థికంగా సాయం చేస్తూనే ఉండేవారు. అందుకే ఆయన మరణవార్తతో ఆ గ్రామం మొత్తం విషాధ ఛాయలు అలముకున్నాయి. దర్శన్ విదేశాల్లో వ్యాపారవేత్తగా రాణించినప్పటికీ, ఎప్పుడూ తన మూలాలను, సొంత ఊరుని విస్మరించలేదని గ్రామస్థులు చెబుతున్నారు. అయన అందరికీ సహాయం చేసేవాడని గుర్తు చేసుకుంటున్నారు. దర్శన్ పూర్వీకుల ఇంటి వద్ద గుమిగూడిన స్థానికులు, ఆయన కుటుంబాన్ని ఓదార్చారు."దర్శన్ కనెమ్ కంపెనీ స్థాపించారు. తరువాత దానిని కోట్లాది రూపాయల విలువగల సంస్థగా తీర్చిదిద్దారు. ఆయన అందరికీ సాయం చేసేవారు. ఎంత బిజీగా ఉన్నా, ఆయన ఎల్లప్పుడు ప్రజల కోసం సమయం కేటాయించేవారు" అని కనెమ్ కంపెనీ మేనేజర్ నితిన్ తెలిపారు. "దర్శన్ చాలా వినయపూర్వకంగా ఉంటారు. ఆయన తన స్వగ్రామంతో ఎప్పుడూ అనుబంధం కలిగి ఉండేవారు. గ్రామంలో అనేక సామాజాకి కార్యక్రమాలకు తోడ్పాటు అందించేవారు. అవసరమైనవారికి లేదనకుండా సాయం చేసేవారు. ఆయన విదేశాల్లో ఎంతో సంపాదించినప్పటికీ, ఆయన హృదయం మాత్రం ఇక్కడే ఉండేది" అని ఓ గ్రామస్థుడు తెలిపారు."దర్శన్ చాలా క్రమశిక్షణ, పట్టుదలతో విదేశాల్లో వందల కోట్ల విలువైన వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఆయన రాజ్‌గఢ్‌లో కనేమ్ కంపెనీకి చెందిన నిర్వాహణ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు. దీని ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించారు. ఈ విధంగా తన జన్మస్థలంలో ఎప్పుడూ అనుబంధం కొనసాగిస్తుండేవారు. భారతదేశానికి వచ్చినప్పుడల్లా ఆయన రాజ్‌గఢ్‌లోని కార్యాలయాన్ని సందర్శించేవారు. గ్రామస్థులతో సఖ్యంగా ఉండేవారు. ఆయన అందరిలో ఒకరిగా తిరిగేవారు. అహంకారం ఏమాత్రం లేదు. ఆయన తన స్వగ్రామంలో చాలా మందికి ఉపాధి అవకాశాలను సృష్టించాలని అనుకున్నారు" అని దర్శన్ కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు.

## సరిహద్దు నిర్వహణపై మరోసారి భారత్‌తో చర్చలు: చైనా

వివాదాస్పద సరిహద్దు ప్రాంతాల నిర్వహణపై చైనా- భారత్ సైన్యాలు మరోసారి చర్చలు జరిపాయి. ఈ విషయాన్ని చైనా రక్షణ శాఖ బుధవారం వెల్లడించింది. సరిహద్దుల్లోని పశ్చిమ ప్రాంత భాగాల నిర్వహణ, నియంత్రణ గురించి ఇరుదేశాల సైనిక ప్రతినిధులు చర్చించారని తెలిపింది. గత శనివారం (అక్టోబరు 25న) భారత్ వైపునున్న మోల్డో - చుశుల్ సరిహద్దు పాయింట్ వద్ద ఈ చర్చలు జరిగాయని పేర్కొంది.సరిహద్దు అంశాలపై సైనిక, దౌత్య మార్గాల ద్వారా నిత్యం సమన్వయం చేసుకోవాలని, కూలంకషంగా సంప్రదింపులను కొనసాగించాలని ఇరుదేశాలు నిర్ణయించినట్లు చైనా రక్షణ శాఖ తెలిపింది. పశ్చిమ సరిహద్దుల్లోని వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) వెంటనున్న వివాదాస్పద ప్రాంతాల్లో సైనిక ఉద్రిక్తతలను తగ్గిస్తూ, కలిసికట్టుగా ముందుకు సాగుతామని పేర్కొంది. అపార్థాలకు తావు ఇవ్వకుండా, సరిహద్దుల్లోని పశ్చిమ సెక్టార్‌లో సుస్థిరతను సాధించాలని సమావేశంలో సంయుక్తంగా తీర్మానించినట్లు చైనా రక్షణ శాఖ తెలిపింది. అయితే ఈ చర్చలపై భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది.తూర్పు లద్ధాఖ్ లోని ఎల్ఏసీ వెంటనున్న సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులపై ఈ ఏడాది జులైలోనూ భారత్ - చైనా చర్చలు జరిపాయి. భారత్ - చైనా సరిహద్దు వ్యవహారాలపై ఏర్పాటైన వర్కింగ్ మెకానిజం ఫర్ కన్సల్టేషన్ అండ్ కోఆర్డినేషన్ (డబ్ల్యూఎంసీసీ) ఆధ్వర్యంలో ఆ సమావేశం జరిగింది. ఆ సందర్భంగా చాలా సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని చైనా ప్రకటన విడుదల చేసింది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 30 అక్టోబర్ 2025

## పేరు మార్పు

ధర్పల్లి (ప్రశ్న న్యూస్)నేను,కూర సుమలత (వివాహానికి ముందు), ఆర్/O. ఇంటి.నెంబర్.1-127/1, దమ్మన్నపేట్ (గ్రామం), ధర్పల్లి (మండల్), నిజామాబాద్ (జిల్లా), తెలంగాణ (రాష్ట్రం). వివాహానంతరం నా పేరును నల్ల లావణ్య, భర్త నల్ల శంకర్ గా మార్చుకున్నానని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

# సినిమాటోగ్రఫీ మంత్రి లేకుండానే

# సినీ కార్మికుల అభినందన సభ

## సీఎం రేవంత్ పై కోమటిరెడ్డి అసంతృప్తి.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)మంగళవారం జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డికి సినీ కార్మికుల అభినందన సభ జరిగింది. ఈ సభకు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాలేదు. ఆయన తన శాఖ పని మీద ముంబైలో ఉన్నారు. తాను లేని సమయంలో సభను ఏర్పాటు చేయడంపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి సన్నిహితుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది.

**కార్మికుల సమ్మె విరమణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి కోమటిరెడ్డి**

కోమటిరెడ్డి వెంకటరెడ్డి సినిమాటోగ్రఫీ మంత్రిగా కార్మికులు బంద్ చేసినప్పుడు సమస్య పరిష్కారానికి పని చేశారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ అందరితో చర్చించారు. ఈ మేరకు సమస్య పరిష్కారం కావడంతో షూటింగులు ప్రారంభమయ్యాయి. ఈ కారణంగానే అభినందన సభను ఏర్పాటు చేసినందున తనకు



ఆహ్వానం లేకపోడవం..తాను హైదరాబాద్‌లో లేనప్పుడు నిర్వహించడాన్ని ఆయన ప్రశ్నిస్తున్నట్లుగా తెలుస్తోంది.

**తన శాఖను సీఎం సన్నిహితుడు ఒకరు హైజాక్ చేస్తున్నారనే భావన**

అయితే కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసంతృప్తి సీఎంపై కాదని, తన శాఖను హైజాక్ చేశారని ఓ సీఎం సన్నిహితుడి మీద అసంతృప్తిగా ఉన్నారని అంటున్నారు. సినీ ఇండస్ట్రీకి సంబంధించిన వ్యవహారాలను పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డి వెంట ఎప్పుడూ ఉండే ఆ నేత చూసుకుంటున్నారని తన దాకా రానివ్వడం లేదని కోమటిరెడ్డి భావిస్తున్నారు. ఎఫ్ డీసీ చైర్మన్ గా ఉన్న దిల్ రాజు కూడా ఆయనతో కలిసి మొత్తం పనులు చక్క బెడుతున్నారని అందుకే రేవంత్ సభకు తనకు తెలియకుండా నిర్వహించారని అనుకుంటున్నారు.

**కోమటిరెడ్డికి సభ గురించి తెలుసని, ఆయనకు ఎలాంటి అసంతృప్తి లేదంటున్న ప్రభుత్వ వర్గాలు**

అయితే ప్రభుత్వ వర్గాలు మాత్రం కోమటిరెడ్డి ఎలాంటి అసంతృప్తి వ్యక్తం చేయలేదని అంటున్నాయి. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో సినీ కార్మికుల ఓట్లు కీలకంగా మారాయి. దాదాపుగా ఇరవై వేల ఓట్లు వారివి ఉంటాయి. అందుకే ఈ అభినందన సభను మూడు రోజుల్లో ఖరారు చేసి నిర్వహించారని అంటున్నారు. ముందస్తుగా నిర్ణయించిన నిర్ణయాలు, పత్తి రైతులకు సంబంధించిన కీలక అంశాలపై సమావేశాలపై కోమటిరెడ్డి ముంబైలో ఉన్నందునే హాజరు కాలేకపోయారని అంటున్నారు.

**మంత్రులతో వరుసగా సీఎం రేవంత్ కు అభిప్రాయ బేధాలు**

ఇటీవలి కాలంలో మంత్రులతో రేవంత్ రెడ్డికి పొసగని పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. ఈ క్రమంలో కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు సహా పలువురు మంత్రులతో వివాదాలు బయటకు వచ్చాయి. ఇప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా అదే బాటలో ఉన్నారన్న ప్రచారంతో తెలంగాణ కాంగ్రెస్ లో కలకలం బయలుదేరింది.

## ప్రజాసేవతో జన్మదిన వేడుకలు జరుపుకున్న యూత్ కాంగ్రెస్ నేత న్యాత నవీన్

**న్యాత నవీన్ సేవా కార్యక్రమం - యువతకు స్ఫూర్తిదాయకం**

**వృద్ధులు సమాజానికి నడిచే చరిత్ర - వారి ఆశీర్వాదాలే నిజమైన శక్తి**

**యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు : న్యాత నవీన్**





వేములవాడ (ప్రశ్న న్యూస్)ప్రజాసేవ పట్ల ఉన్న అభిరుచి, వృద్ధుల పట్ల ప్రేమను ప్రతిబింబిస్తూ వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తన జన్మదిన వేడుకలను స్ఫూర్తిదాయకంగా బుధవారం జరుపుకున్నారు.వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో కలిసి భోజనం ఏర్పాటు చేసి,వారికి స్వయంగా వడ్డించడం ద్వారా నవీన్ తన పుట్టినరోజును సామాజిక సేవతో మిళితం చేశారు.సాధారణంగా స్నేహితులు, అభిమానులతో వేడుకలు చేసుకునే ఈ తరుణంలో వృద్ధాశ్రమంలో సేవ చేయడం ఆయన ఉన్నత మనసుకు నిదర్శనం.వృద్ధుల ఆశీర్వాదాలే తనకు నిజమైన బహుమానమని ఆయన పేర్కొన్నారు.న్యాత నవీన్ ఈ సేవా కార్యక్రమం యువతకు ప్రేరణగా,సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వృద్ధులు మన సమాజానికి నడిచే చరిత్ర. వారి ఆశీర్వాదాలు మనకు నిజమైన శక్తి.పుట్టినరోజు వంటి వేడుకలలో వారికి సంతోషం కలిగించడం కంటే గొప్పదేమి లేదు. నేను ఎల్లప్పుడూ ప్రజలతో,ప్రజల కోసమే ఉంటానని అన్నారు.ఈ నేపథ్యంలోప్రజలతో కలసి,ప్రజల కోసం పనిచేస్తున్న నవీన్ కు వేములవాడ యువత,పలువురు కాంగ్రెస్ నాయకులు,అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాసేవ పట్ల అంకిత భావంగల నాయకుడు నవీన్ - యువతకు ఆదర్శం

**యూత్ కాంగ్రెస్ నేతలు**

**ఘనంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ జన్మదిన వేడుకలు**





చందుర్తి / కోనరావుపేట (ప్రశ్న న్యూస్)వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం చందుర్తి, కోనరావుపేట మండలాల్లో యూత్ కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు.చందుర్తి మండలంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపూర్ బాలు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి న్యాత నవీన్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కోనరావుపేట మండల కేంద్రంలో కూడా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ న్యాత నవీన్ ప్రజాసేవ పట్ల అంకితభావంతో, పార్టీ పట్ల విశ్వాసంతో, ముఖ్యంగా యువతను రాజకీయాల్లోకి రాబట్టి వారికి మార్గదర్శకత్వం వహిస్తున్నారని అన్నారు. ఆయన యువతకు రాజకీయ అవగాహన కల్పిస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే తపనతో కృషి చేస్తున్నారని కొనియాడారు.నవీన్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శీనన్న చూపిస్తున్న ప్రజాసేవా మార్గంలో నడుస్తూ, యువతకు ప్రేరణగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరింత మంది యువతను తన స్ఫూర్తితో ప్రజాసేవ దిశగా నడిపించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపూర్ బాలు, ప్రణయ్, అజయ్, పెంట శ్రీకాంత్, కాపిల్ల రాజు, పాకనాటి దివాకర్, అజయ్ సన్నీ, పల్లాపిసాక్, న్యాత మజన్, ఉదయ్, అశోక్, ఎబినేచర్, చందు, సమర్పన్, గణేష్, అలాగే కొనరావుపేట మండల కో-ఆర్డినేటర్ నవీన్,వినయ్, రాజు, నిమ్మపెల్లి అజయ్, అనిల్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ముందే ప్రచురించిన "ప్రజా ప్రశ్న"

**- పంచాయతీ రాజ్ అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం..**

**- వరద ఉధృతికి పూర్తిగా కూలిపోయిన ఎర్రవాగు చప్టా..**

**- రాక పోకలకు అంతరాయంతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు..**







జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 29: పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యం. ప్రజలకు శాపంగా మారుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలపరిధిలోని మాచినేనిపేట, వాగొడ్డు తండా గ్రామాల మధ్య ఎర్రవాగుపై గత పదిరోజుల క్రితం ఇసుక లోడుతో చప్టాపై ట్రాక్టర్ వెళ్తున్న క్రమంలో ఒక్కసారిగా చప్టా కుంగిపోవడంతో కాంక్రిట్ ముక్కలై ట్రాక్టర్ ట్రక్కు ఇరుక్కుపోయింది. ప్రమాదం సంభవించిన సమయంలో, ప్రజలు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న పంచాయతీ రాజ్ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి తాత్కాలిక మరమ్మతులతో చప్టాపై మట్టిని పోసి మమ అనిపించారు. చప్టా పై మట్టిని పోయాడంతో కురుస్తున్న భారీ వర్షాలకు పోసిన మట్టి చిత్తడి చిత్తడి కావడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామవాసులు నిత్యవసర సరుకులకు వ్యవసాయ అవసరాలకు మందులు తేవాలన్న అదే చప్టా పై నుండి రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. వర్షాలు పడుతుండడంతో చప్టా పై వేసిన మట్టి చిత్తడిగా మారి గ్రామ వాసులకు నరకయాతనగా మారిందని. రాబోయే తుఫాన్ వలన మరింత ఇబ్బందులు పడక తప్పదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకుని శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారని ప్రజా ప్రశ్న దినపత్రికలో వార్త ప్రచురించబడినది.

**- తుఫాన్ వల్ల వరద ఉధృతికి దెబ్బతిన్న చప్టా..!**

మండల పరిధిలోని మాచిన్నపేట వాగొడ్డుతండా గ్రామాల మధ్య ఎర్రవాగుపై వంతెన (చప్టా) బుధవారం మోథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగుల వరద ఉధృతకి చప్టా కూలిపోయింది. దీంతో గురువాగతండా, వాగుడు తండా, మాచినేని పేట నుంచి సుజాతనగర్ కొత్తగూడెం జూలూరుపాడు వెళ్లే మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆ సమయంలో వంతెనపై ఆటోలు ఇరుక్కుపోయాయి. వంతెన దుస్థితిపై పంచాయతీరాజ్ అధికారులు హుటాహుటిన పర్యవేక్షణ చేసి తాత్కాలికంగా మట్టి పోసి నిర్లక్ష్యం వ్యవహరించారని, కేవలం వారి నిర్లక్ష్యంతోనే ఈ దుస్థితి వచ్చిందని వాహనదారులు వాపోతున్నారు.


**- అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట..?**

కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న చప్టా ఒక్కసారిగా కుప్పకూలిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. అయితే, ఇందులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ వారంలో ఇది రెండో ఘటన కావడం గమనార్హం. మండలపరిధిలోని ఎర్రవాగు పై ఉన్న చప్టా నరసాపురం, కొమ్ముగూడెం, మాచినిపేట,గ్రామాలను కలుపుతోంది. ఈ చప్ట్ పై నుంచి ప్రతిరోజూ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా బుధవారం సాయంత్రం వరద ఉద్రుతికి ఇది భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

ఈ చప్టా దాదాపు 7-8 సంవత్సరాల క్రితం నిర్మించిందని, దీని నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్లే కూలిపోయిందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.చప్టా కుప్పకూలడంతో వాగు మీదుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానికులు పొరుగు గ్రామాలకు వెళ్లడానికి చాలా దూరం ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు.

# వేములవాడలో ఆధునిక సీసీ కెమెరాలు ప్రారంభం






## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా ఎస్పీ : మహేష్ బి. గితే**

వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా భద్రతను మరింత బలోపేతం చేస్తూ ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏ.ఎన్.పి.ఆర్) సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పట్టణానికి వచ్చే ఐదు కీలక మార్గాల్లో వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించే విధంగా ఈ ఆధునిక కెమెరాలు పనిచేస్తాయి.బుధవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కెమెరా వ్యవస్థను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పాపూర్ బస్టాండ్ (కరీంనగర్ దారి), సిరిసిల్ల దారి వంటి ఐదు ప్రదేశాల్లో ఏ.ఎన్.పి.ఆర్ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. వీటి ద్వారా ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు, అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల వివరాలను ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి, సంబంధిత యజమానులకు ఈ-చాలాన్‌లు జారీ చేయబడతాయని వివరించారు.ఈ ఆధునిక సాంకేతికత వలన ట్రాఫిక్ ఉల్లంఘనల నియంత్రణతో పాటు చోరీ వాహనాలు, అనుమానాస్పద వాహనాలను గుర్తించడం, నేర పరిశోధన వేగవంతం కావడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఎస్పీ తెలిపారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, స్పీడ్ పరిమితులను పాటించడం వంటి నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.ఆటోమేటిక్ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకొచ్చిన వేములవాడ ఐఎంఏ సభ్యులకు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పట్టణంలోని ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్లు వీరప్రసాద్, శ్రీనివాస్,ఎస్ఐలు రామ్మోహన్,వెంకట్రాజం, ఎల్లగౌడ్,రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధమైన 1962 సిబ్బంది

**వేతనాలు అందక ఆవేదన**

**నిలిచిపోనున్న పశు సంరక్ష సేవలు**

**- సిబ్బంది పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం**

వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 1962 పశుసంచార వాహన సేవల సిబ్బంది వేతనాలు అందక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా జీతాలు రాక కుటుంబ పోషణ భారంగా మారిందని వేములవాడ డివిజన్



సిబ్బంది తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాల సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "మూగజీవాల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న మా పరిస్థితిపై ప్రభుత్వం కరుణ చూపాలి" అని వారు కోరారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 30 అక్టోబర్ 2025

## రైతుల ధాన్యం రక్షణకు చర్యలు తీసుకోవాలి

**చొప్పదండి శాసనసభ్యులు : డాక్టర్ మేడిపల్లి సత్యం**

**తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు - అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన**



గంగాధర (ప్రశ్న న్యూస్)తుఫాన్ ప్రభావం కారణంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు.ఎమ్మెల్యే సత్యం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితులను సమీక్షించారు. వర్షాల కారణంగా రైతుల వరి ధాన్యం నష్టపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఇప్పటికే ఐకెపి కేంద్రాలు ప్రారంభమైన నేపథ్యంలో అక్కడ తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట టార్పాలిన్ షీట్లు రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.అలాగే రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రజలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సత్యం ఆదేశించారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజల భద్రత కోసం అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.

## యాకూబ్‌పై దిశ చట్టం కింద కేసు నమోదు చేయాలి

**బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార**

**ప్రతినిధి : అతికం రాజశేఖర్ గౌడ్**



గంగాధర (ప్రశ్న న్యూస్)కరీంనగర్ జిల్లా,గంగాధర మండలం,కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అటెండర్ యాకూబ్ పాషాపై దిశ చట్టం కింద కేసు నమోదు చేయాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి,న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే బీసీ రాజ్యాధికార సమితి ఆందోళనలకు దిగుతుందని హెచ్చరించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి ని దర్శించుకున్న సెక్రటరీ హరి జవహర్ లాల్



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)డాక్టర్ హరి జవహర్ లాల్, సెక్రటరీ, రెవెన్యూ ఎండోమెంట్స్ వారు బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి ఇచ్చేశారు. సెక్రటరీ ఆలయం నందు జరుగు గోపూజ, సుప్రభాతం, శ్రీ స్వామి అమ్మవారి అభిషేకం మొదలగు సేవలలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి, చైర్మన్ కొట్టే సాయి కుమార్ మరియు అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి చైర్మన్ కొట్టే సాయి కుమార్ తీర్థప్రసాదాలు చిత్రపటం.వేద పండితులు ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఏ పి ఆర్ ఓ రవి, ఆలయ ఇన్స్పెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం

**బీజేపీ వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్ పిలుపు**



వేములవాడ (ప్రశ్న న్యూస్)ఉక్కు మనిషిగా ఖ్యాతి గడించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 31న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే ఈ వేడుకలకు వేములవాడ నుండి భాజపా శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య,మెరుగు లక్ష్మణ్, జవ్వాజి రాజశేఖర్, సంపత్, బాలరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో రైతులకు ఎక్కడ న్యాయం జరగడంలేదు: మాజీ ఎంపీ చింతామోహన్

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)శ్రీకాళహస్తిలోని ప్రెస్ క్లబ్ నందు మాజీ ఎంపీ చింతామోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీ చింతా మోహన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం అవినీతి మయంగా మారిందని, సెల్ఫోన్ కౌంటర్ నందు, చెప్పుల కౌంటర్ నందు, మరియు కార్ పార్కింగ్ లలో భక్తులు నిలువు దోపిడీ చేస్తూ అధిక మొత్తంలో వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం ప్రజా ప్రతినిధులు వాటిపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని, ఇకనైనా కాంట్రాక్ట్ దారులు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న వైనాన్ని ఆలయ అధికారులు దృష్టి సారించి వాటిని



అరికట్టాలని కోరారు కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎక్కడ న్యాయం జరగడంలేదని , ప్రస్తుతం తుఫాన్ ప్రభావంతో పడిన వర్షపాతాలతో రైతులు వారివారి పంటలు నీట మునిగి అప్పుల పాలపై, ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతన్నలను ఆదుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు రైతులకు ఎంత సబ్సిడీ ఇచ్చాయో తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమలు తీసుకువస్తానని దేశవిదేశాలు తిరుగుతున్నాడు కానీ ఇప్పటివరకు ఏ వక్క పరిశ్రమను ఆంధ్రప్రదేశ్ కు తీసుకున్న రాలేదని ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమలు తీసుకుని వచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అదేవిధంగా రైతులని ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# తీగలగుట్టపల్లిలో దొంగతనాల మిస్టరీ ఛేదన - రూ.12 లక్షల బంగారం రికవరీ

**దొంగ పట్టివేత - రిమాండ్ కు తరలింపు**

**రూరల్ సీఐ బృందానికి అభినందనలు**

**- రివార్డు నగదు అందజేత**

**కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్**

**ఏసీపీ : విజయ్ కుమార్**

కరీంనగర్ (ప్రశ్న న్యూస్)కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని తీగలగుట్టపల్లి రెవెన్యూ కాలనీలో ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనాలకు పాల్పడిన నిందితుడు మహమ్మద్ ముస్తాక్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు బుధవారం చాకచక్యంగా వ్యవహరించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.12 లక్షల విలువైన 91 గ్రాముల బంగారం, రూ.5 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ ఏసిపి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు ఆన్లైన్ బెట్టింగ్ గేమ్, డాష్ రమ్మీకు బానిసైన ముస్తాక్ అప్పుల పాలై దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ నేపథ్యంలో సీపీ గౌష్ ఆలం ఏసీపీ విజయ్ కుమార్



పర్యవేక్షణలో రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాశ్ గౌడ్ బృందం కేసును ఛేదించింది.నిందితుడిని రిమాండ్‌కు తరలించగా, కేసు ఛేదించిన సిబ్బందిని సీపీ అభినందించి నగదు రివార్డును అందించారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన మంత్రి నారాయణ

**అధికారులకు, టిడిపి శ్రేణులకు మంత్రి నారాయణ ప్రశంసలు**

**- టెలికాన్ఫరెన్స్ లో మంత్రికి అందుబాటులో ఉంటున్న అధికారులు, టిడిపి శ్రేణులు**

**- నగర శివారు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన టిడిపి శ్రేణులు**

**- గుడిసెల్లో నివసిస్తున్న వారికి తాత్కాలిక ఉపశమనం కింద సొంత నిధులతో టార్పాలిన్ పట్టలు పంపిణీ**

**- విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా దిశా నిర్దేశం చేసిన మంత్రి నారాయణ**

నెల్లూరు (ప్రశ్న న్యూస్)తుఫాన్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకునేందుకు ఇటు అధికారులు అటు టిడిపి శ్రేణులు



చేసిన సేవలు అభినందనీయమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రశంసించారు. నెల్లూరు నగర శివారు ప్రాంతాల్లో గుడిసెల్లో నివాసం ఉంటున్న వారికి మంత్రి నారాయణ ఆదేశాల మేరకు మంత్రి సొంత నిధులతో టార్పాలిన్ పట్టలను టిడిపి శ్రేణులు పంపిణీ చేశారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వారికి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం, సాయంత్రం భోజనం ఏర్పాట్లపై అధికారులతో టిడిపి శ్రేణులు క్షేత్రస్థాయిలో సమీక్షించారు. తుఫాన్ లాంటి పరిస్థితుల్లో ప్రజలను అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉందంటూ మంత్రి నారాయణ ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు, టిడిపి శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి వానలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సహాయక చర్యలు చేపట్టారు. ఇబ్బందుల్లో ఉన్నవారికి భరోసా కల్పించారు . మొంథా తుఫాన్ తీరం దాటడంతో నెల్లూరు నగరంలో ప్రస్తుత పరిస్థితిని మంత్రి నారాయణ కు అధికారులు, టిడిపి శ్రేణులు తెలియజేస్తున్నారు. అమరావతిలోని ఆర్టీజిఎస్ నుంచి ఒక పక్క తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమీక్షల్లో పాల్గొంటూ ,మరో పక్క వరుస టెలి కాన్ఫరెన్స్ ల ద్వారా నెల్లూరు అధికారులకు సూచనలు ఇస్తూ , క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు టిడిపి శ్రేణులను రంగంలోకి దింపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమన్వయంతో అధికారులు, టిడిపి శ్రేణులు చేసిన సేవలను మంత్రి నారాయణ అభినందించారు.తుఫాన్ తీరం దాటినప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరికలతో నెల్లూరు జిల్లా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులకు మంత్రి పలు సూచనలు చేస్తున్నారు. మంత్రి నారాయణ సేవా దృక్పథాన్ని,కార్య దక్షతను నగరవాసులు కొనియాడుతున్నారు.

# మొంథా కారణంగా భారీ వర్షాలు నేపథ్యం పర్యవేక్షణలో అధికారులు



తల్లాడ, అక్టోబర్ 29 (ప్రశ్నన్యూస్) : స్థానిక తల్లాడ మండలం లో మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు తల్లాడ మండల కేంద్రంతో పాటు తల్లాడ నుంచి గొల్లగూడెం వెళ్ళు మార్గంలో మీరు రోడ్డుపై నుంచి ప్రవహించడం వల్ల ప్రమాదాలు జరగకుండా స్థానిక తల్లాడ మండల ఎంపీడీవో సురేష్ బాబు, సంఘటన స్థలాన్ని పరిశీలించి అటుగా ఎవరూ రాకపోకలు సాగించవద్దని చెప్పి తల్లాడ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రక్కును అడ్డంగా పెట్టించడం జరిగింది,, అదేవిధంగా బిల్లుపాడు నుండి రామచంద్రపురం వరకు వెళ్ళు రోడ్డు మార్గంలో ఉన్న ఏరు పొంగి రోడ్డు పైకి నీళ్లు రావడంతో అధికారం బృందం అక్కడికి వచ్చి వరద ఉధృతిని పరిశీలించి అటుగా రాకపోకలు నియంత్రించాలని దానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ శ్రీమతి ఆర్ ఎస్ ఏపీ లతా ( డిపిఓ ), ఖమ్మం డివిల్పిఓ విజయలక్ష్మి, కల్లూరు డివిల్పిఓ జివిఎస్ నారాయణ మరియు పంచాయతీ సెక్రటరీలు పాల్గొనడం జరిగింది ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకూడదు అని ఎవరైనా శిథిలావస్త ఉన్న ఇంట్లో ఉంటే వారిని పునరావాస కేంద్రానికి తరలించాలని నిరంతరం పంచాయతీ సెక్రటరీలు పరిశీలిస్తూ ఉండాలని డిపిఓ ఆర్ఎస్ ఏపీ లతా ఆదేశించారు.

# ఏసీబీ వలలో యాదగిరిగుట్ట ఆలయ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ రామారావు

**దేవాదాయ శాఖలో పెద్ద అవినీతి చేప చిక్కింది**

యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట శ్రీ క్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఈగా పనిచేస్తున్న రామారావు బుధవారం ఉప్పల్ లో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూ. 1,90,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.రామారావు గత కొన్నెండ్లుగా యాదగిరిగుట్ట దేవస్థానం ఎలక్ట్రిసిటీ విభాగంలో పలు హోదాలలో విధులు నిర్వహిస్తున్నాడు. గతంలో కూడ రామారావుపై చాల రకాలు అవినీతి ఆరోపణలు వచ్చి సస్పెండ్ అయ్యాడు.



రామారావు కూడబెట్టిన అక్రమ ఆస్తుల గురించి ఏసీబీ అధికారులు దృష్టి పెట్టినట్లు సమాచారం. ధర్మాదాయ శాఖ చరిత్రలో ఎస్.ఈ స్థాయి అధికారి, గుట్ట దేవస్థానంలో ఈ స్థాయి అధికారి ఏసీబీకి పట్టు పడడం ఇదే ప్రథమం. గద్ద కొన్నేళ్లుగా రామారావుపై అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున రావడం సర్వసాధారణమైపోయింది. ఉప్పల్లోని మెడిప్లస్ మెడికల్ షాప్ వద్ద జరిగిన ఈ ట్రాప్ తర్వాత రామారావును యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లోని ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. రామారావు ఇటీవల చేసిన సంతకాలు, తీసుకున్న ప్రాధాన్యత కలిగిన అంశాలు తదితర వివరాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే బినామీ ఆస్తులను కూడా భారీగా కలిగి ఉన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. యాదగిరిగుట్టపై కొంతమంది అధికారులు భారీగా అవినీతి అక్రమాలు చేసి కోట్లలో అక్రమ సొమ్ము సంపాదించిన ఆరోపణలు ఉన్నాయి ఆ అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 30 అక్టోబర్ 2025

## ఆందోళలో రైతన్నలు..!!

**- మొథా తుఫాన్ ధాటికి ధ్వంసమైన వరి,పత్తి పంటలు..**



జూలూరుపాడు(ప్రశ్న న్యూస్) అక్టోబర్, 29: జూలూరుపాడు మండలంలో మొథా తుఫాన్ దాటికి, వరి, పత్తి పత్తి పంటలు నీట మునిగి పూర్తిగా ధ్వంసం అయినాయి. సెప్టెంబర్ నెల నుండి ఏకధాటిగా వర్షాలు కురుస్తుండడంతో పంటచేలలో పూటలు పడి పత్తి చేలు ఎర్రబారి చేతికొచ్చిన పంట వర్షార్పణం కావడంతో దిగాలు పడ్డ రైతన్నలకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఇప్పుడు మొథా తుఫాన్ తన ప్రతాపం చూపిస్తూ ఉండడంతో ఉన్నది కాస్త ఊడినట్టు కొద్దో గొప్పో మిగిలిన పత్తి కూడ పూర్తిగా ధ్వంసం అయింది. పొట్ట దశకు వచ్చిన వరి పంట కూడా నేలకొరిగి రైతులకు తీవ్ర విషాదం మిగిల్చింది. పంటలు చేతికందే దశలో వర్షాలు తుఫాన్లు రైతులకు విషాదాన్ని మిగిల్చాయి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**మొంథా తుఫాన్ ప్రభావం - రైతుల ఆవేదనను**

**మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లి వినతి**

**రైతుల నష్టంపై చర్చ - సివిల్ సప్లయ్స్ మంత్రిని కలిసిన పొన్నం**

**ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో "మొంథా" తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పంటలు విస్తృతంగా దెబ్బతిన్నాయని తెలియజేస్తూ సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్,సిద్ధిపేట, హనుమకొండ జిల్లాల్లో పంటలు నీటమునిగిపోవడం, ధాన్యం తడిసిపోవడం, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఇద్దరు ప్రజాప్రతినిధులు మంత్రికి వివరించారు. రైతులకు తక్షణ సాయం అందించేందుకు అధికారులను పంపించి నష్టాన్ని అంచనా వేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.రైతుల కష్టాలు గుర్తించిన సివిల్ సప్లయ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ"ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకెళ్తాం. పంట నష్టానికి గురైన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసినా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సత్యం వెల్లడించారు.

**రాజ బొల్లారంలో ఘనంగా క్షేత్ర దినోత్సవం**



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా రాజ బొల్లారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వరి ఎన్ టి యు 1010 రకంపై క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో మేడ్చల్ మండలంలో అన్ని గ్రామాలలో ఎంపిక చేయబడిన రైతులకు బ్రీడర్ సీడ్ ఎమ్ టి యు 1010 విత్తనాన్ని అందజేశారు. క్షేత్ర దినోత్సవం అని పురస్కరించుకొని ఎంపిక చేయబడిన రైతులకు శాస్త్రవేత్తలతో నేరుగా సొంత విత్తన అభివృద్ధికి మెలుకువలు తెలిపారు. మీరు పండించిన విత్తనాన్ని తోటి రైతులకు ఇవ్వాలని సూచించారు. శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, సైంటిస్ట్ డాక్టర్ సుధా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ఏడిఏ వెంకట్రావు, మేడ్చల్ మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి, ఏఈఓ తేజస్విని సుమిత రైతులు బిక్షపతి లక్ష్మీనారాయణ, మల్లేష్, రమేష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

**అన్నారుగూడెంలో వర్షానికి పునరావాస కేంద్రానికి తరలింపు..**



తల్లాడ, అక్టోబర్ 29 (ప్రశ్నన్యూస్): మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఇళ్లల్లోకి నీరు చేరిన వారిని స్థానిక అధికారులు పునరావాస కేంద్రానికి తరలించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద వారికి పునరావాసం కల్పించి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సూచనల మేరకు ఇళ్లల్లోకి నీరు వచ్చి ఉండలేని వారిని కేంద్రానికి తరలించారు. అదేవిధంగా ఉదయం మండల అధికారులు గ్రామాన్ని సందర్శించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లల్లోకి నీరు వచ్చి ఉంటే కేంద్రానికి వచ్చి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా ఎఫెక్ట్ తల్లాడ ఎస్ఐ సూచనలు.



తల్లాడ, అక్టోబర్ 29 (ప్రశ్నన్యూస్): మండలంలో మొంథా తుఫాను వల్ల కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ వెంకటకృష్ణ సూచించారు. వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో ఇళ్లలోని స్విచ్ బోర్డులను, విద్యుత్ స్తంభాలు చేతులతో తాకరాదని. అలాగే వ్యవసాయ బావులు బోరు బావులు వద్ద తడిచేతులతో స్టార్టర్ బాక్సులను, సర్వీస్ వైర్లను ముట్ట వద్దని జాగ్రత్తగా ఉండాలని కోరారు, చేపల వేటకు వాగులు, వంకలు దాటడం వంటివి చేయవద్దని హెచ్చరించారు, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే వెంటనే డయల్ 100 సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

# ధరూర్ మెట్పల్లిలో దొంగతనాలు చేసిన అంతర్

# రాష్ట్ర దొంగల ముఠా నాయకుడు అరెస్ట్ : డీఎస్పీ






జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)గతంలో మహారాష్ట్రలోని నాందేడు, ధర్మాబాద్, హింగోలి జిల్లాలలో సైతం దొంగతనాలు జరిపిన దొంగల ముఠా, అదిలాబాద్,నిర్మల్ జిల్లాలలో చోరీలు చేసిన దొంగల ముఠా, జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ధరూర్ గ్రామంలో 2025 అక్టోబర్ 13న తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో గల బంగారు, వెండి, నగదు రూపాయలను దొంగిలించినారని అని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్పి రఘుచందర్,జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో స్పెషల్ గా మూడు టీమ్ లు ఏర్పాటు చేసి నిందితుల గురించి గాలింపు చర్యలు చేపట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో కొద్ది రోజుల క్రితం ముగ్గురు నిందితులను పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది, నిందితులను జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో పరారీలో ఉన్న మార్కులే అనిల్ ను పట్టుకోవడం కోసం రూరల్ ఎస్సై ఎన్ సధాకర్ తో పాటు ఎం.శ్రీనివాస్, ఏ.మోహన్, ఎండి ఉమర్, మహేందర్, ఎన్ శ్రీనివాస్ మరొక టీం ను ఏర్పాటు చేయగా వెతికే క్రమంలో బుధవారం రోజు చలిగల్ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు అతన్ని పట్టుకొని నిందితుడి వద్ద నుండి వెండి, బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు.అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పట్టుకోవడంలో రూరల్ ఎస్సై ఎన్. సధాకర్, మెట్పల్లి ఎస్సై పి.కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్సై రాజు, ఏఎస్సై ఎం.సత్తయ్య, కానిస్టేబుల్ ఎం.శ్రీనివాస్, ఏ.మోహన్, ఎస్. రమేష్, ఎన్ శ్రీనివాస్, ఎస్ .కిరణ్, ఎస్.విశాల్, ప్రణయ్, ఆంజనేయులు, సత్యనారాయణ మరియు ఎండి ఉమర్, మహేందర్ , సాంకేతిక పరిజ్ఞాన నిపుణులు మల్లేష్, మహేష్, రాజశేఖర్ మొదలైన టీమ్ అహర్నిశలు కృషి చేశారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వరి పంట నష్టం

**మొంథా తుఫాన్ ఎఫెక్ట్**

**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న**

**వర్షంతో అవస్థలు**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మొంథా తుఫాన్ ప్రభావం మేడ్చల్ జిల్లాలో స్పష్టంగా కనిపించింది. అర్ధరాత్రి నుండి మరుసటి రోజు వర్షం కురుస్తుండడం వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్లపై వరద నీరు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గోతులు పడ్డ పడ్డ రోడ్లపై నీరు చేరి ఎక్కడ గోతి ఉందో ఎక్కడ రోడ్డ ఉందో అర్థం కాక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ తో పాటు, షామీర్పేట్, అలియాబాద్, తూముకుంట, ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది. ముఖ్యంగా ఉదయం పాఠశాలలకు వెళ్లే



విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఉద్యోగుల సైతం విధుల కోసం వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు

**వరి పంట నష్టంకు నష్టం**

తుఫాను ఎఫెక్ట్ వల్ల మ్చేల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల జిల్లాలో ప్రధాన పంటైన వారికి నష్టం జరిగింది. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని నూతనకల్ ప్రాంతంలో గాలి వెయ్యడం వల్ల వరి పంట పక్కకు ఒరిగింది. అంతేకాకుండా రోడ్లపై ఆరబెట్టిన వడ్ల సైతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వడ్లు తడిచిపోయాయి. మేడ్చల్ జిల్లాలో సన్న రాకపు వరిని వేస్తారు. ఇందులో భాగంగా మేడ్చల్ జిల్లాలో 4,580 ఎకరాలలో సన్న రకపు వరిని వేశారు. సన్న రాకపు వరి అంతా కొత్త ఆలస్యంగా చేతికి వస్తుంది. మరో రెండు వారాల లో చేతికి వచ్చే పంట తుఫాను ప్రభావం వల్ల కురిసిన వర్షంతో వరి కి కొంత నష్టం జరిగినట్లు తెలుస్తుంది. నూతనకల్ పరిసర ప్రాంతాలలో ఇంకా చేతికి రాని సన్న రకపు వరి తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న వర్షం తో పక్కకు ఒరిగి నష్టం వాటిల్లినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావము గురువారం సైతం ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణపై పంజా విసిరినా మొంథా

**-ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక వర్షపాతం**

**-పర్వతగిరిలో రికార్డుస్థాయిలో**

**35 సెం.మీ. వర్షం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో రికార్డుస్థాయిలో వర్షం కురిస్తోంది. గడిచిన ఆరు గంటలుగా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. వరంగల్ జిల్లాలోని పర్వతగిరిలో రికార్డుస్థాయిలో 34.8 సెం.మీ. వర్షపాతం నమోదయ్యింది. సిద్ధిపేట జిల్లాను కూడా వర్షాలు ముంచెత్తుతున్నాయి. ప్రస్తుతం వాయుగుండంగా బలహీనపడిన మొంథా తుఫాను ఖమ్మం జిల్లాకు తూర్పుగా 110 కి.మీ., ఒడిశాలోని మల్కాన్‌గిరికి దక్షిణ నైరుతి దిశగా 130 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్టు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 12 కి.మీ.వేగంతో వెళ్తోన్న వాయుగుండం ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమేపి బలహీనపడి అల్పపీడనంగా మారుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

హన్మకొండ, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రెబర్తిలో 17.4, దూల్మిట్టలో 15.9, చేర్యాలలో 15 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది. యాదాద్రి, హన్మకొండ, ములుగు, సిద్ధిపేట, జనగాం, మహబూబ్‌బాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయ్యింది. ఈ జిల్లాల్లో




గురువారం భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం హన్మకొండ, ములుగు, మహబూబ్‌బాద్, సిద్ధిపేట జిల్లాల్లో విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. హన్మకొండ, ములుగు జిల్లాలకు మరో 24 గంటల పాటు రెడ్ అలర్ట్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

సిద్ధిపేట, హన్మకొండ, వరంగల్, జనగాంలో బుధవారం అర్ధరాత్రి వరకు అత్యంత భారీ వర్షం కొనసాగి తర్వాత క్రమంగా తగ్గే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మెన్ అంచనా వేశారు. ఏకంగా 40 సెం.మీ. వర్షపాతం నమోదై మెరుపు వరదల సంభవిస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, మంచిర్యాల, నిర్మల్, అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు మెరుపు వరదలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, రైల్వే ట్రాక్‌పై వరద నీరు భారీగా చేరడంతో కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను అధికారులు వెనక్కి పంపారు. తిరిగి వరంగల్ రైల్వే స్టేషన్‌కు పంపినట్టు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్‌బీ ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు రంగంలోకి దిగారు. వరంగల్ నగరం ప్రస్తుతం వరద ముంపు ముంగిట ఉంది. ఇక, భారీ వర్షాలతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. వరి పంట చేతికొచ్చే సమయంలో తుఫాను వారిని దెబ్బతీసింది.

# త్యాగమూర్తులను స్మరించుకుందాం

**ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం**

**తల్లితండ్రుల ఆశయాలను వమ్ము చేయొద్దు**

**నేటి యువతే దేశానికి వెన్నుముక**

ఉప్పల్ (ప్రశ్న న్యూస్)పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఉప్పల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ రామంతాపూర్ విద్యార్థుల సమక్షంలో పోలీసుల పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసులు సమాజ సేవకై అహర్నిశలు కృషి చేస్తారని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణే తమకు ముఖ్యమని ట్రాఫిక్ నియమాలను పాటించాలని పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువద్దని ఉప్పల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పడంలో ముఖ్యపాత్ర పోషించడమే కాక, సంక్షోభం,విపత్తు లేదా రోజువారీ పనుల్లోనైనా,వారి నిబద్ధత ఎప్పుడూ ఉన్నతంగా ఉంటుందని, ధైర్యం, క్రమశిక్షణ, మరియు కరుణ అవసరమైన సవాళ్లను ఎదుర్కొంటామని ఇతరుల శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను సైతం పణంగా విధులు నిర్వహిస్తామని, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ఆశయాలను, మనము చట్టాలను గౌరవించుట ద్వారా రోడ్డు నియమాలను




పాటించుట ద్వారా వారి ఆశయాలను వాటిని నెరవేర్చవచ్చని తెలియపరుస్తూ విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని డ్రైవింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధమని, లైసెన్స్ లేకుండా పిల్లలకు తల్లిదండ్రులు టూ వీలర్లు, ఫోర్ వీలర్లును ఇవ్వవద్దని తల్లితండ్రుల ఆశయాలను వమ్ము చేయకూడదని,పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోవద్దని ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు బాభ్య నాయక్, జి.మల్లేష్, రమేష్ ,మాధవరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 30 అక్టోబర్ 2025

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం (ప్రశ్న న్యూస్)భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ఉప్పల్ నియోజకవర్గం లోని 10 డివిజన్ ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.అధికారులను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.వర్షాలకు రోడ్లపై ఎక్కడ నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మీద నుంచి కాల్వల్లోకి వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన కాలనీల్లో పర్యటించి ప్రమాదకార మ్యాన్ హెూల్స్,నాలాలకు సేఫ్టీ జాలీలు,అనధికార సెల్లార్ గుంతలు,శిథిల భవనాలు,లోతట్టు ప్రాంతాలు మొదలైనవి గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇచ్చి గుర్తించిన వాటిలో పనులు వెంటనే జరిగేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు.

## నదిలో పడవ బోల్తా పడి 24 మంది గల్లంతు- రాత్రి కావడంతో సహాయక చర్యలకు ఆటంకం



ఉత్తర్‌ప్రదేశ్ బహ్రైచ్‌లో ఘోర పడవ ప్రమాదం జరిగింది. కౌడియాల నదిలో ఓ పడవ బోల్తా పడి 24 మంది గల్లంతయ్యారు. ప్రమాద సమయంలో పడవలో 28 మంది ఉండగా, అందులో నలుగురిని సురక్షితంగా బయటపడ్డారు. మరోవైపు సమాచారం అందుకున్న %ాణ=ఖీ, చీణ=ఖీ%, జిల్లా అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల సాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా విచారం వ్యక్తం చేశారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని %ాణ=ఖీ, చీణ=ఖీ%, జిల్లా అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో లఖింపూర్ జిల్లాలోని ఖైరతియా గ్రామం నుంచి సుమారు 28 మంది పడవలో పక్కన ఉన్న భరతపూర్‌కు బయలుదేరారు. అయితే, బహ్రైచ్ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రాంతంలోని మారుమూల భరతపూర్ గ్రామం సమీపానికి రాగానే కౌడియాల నదిలో ఈ ప్రమాదం జరిగింది. పడవ బోల్తా పడగానే అందులోని నలుగురు ఈదుకుంటూ సురక్షితంగా బయటకు వచ్చారని స్థానికులు చెబుతున్నారు. నీటి ప్రవాహం బలంగా ఉండటం వల్లే పడవ అదుపు తప్పి నదిలో బోల్తా పడిందని వివరిస్తున్నారు. సురక్షితంగా ఈదుకుంటూ బయటకు వచ్చిన వారిని లక్ష్మీ నారాయణ్, రాణి దేవి, జ్యోతి, హరిమోహన్‌గా గుర్తించారు. గల్లంతైన వారిలో పిల్లలు, మహిళలు ఉన్నారని స్థానికులు చెప్పారు. అయితే రాత్రి సమయం కావడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు. సహాయక చర్యలు జరుగుతున్నాయని, పడవలో ఉన్న ప్రయాణికుల సంఖ్య, తప్పిపోయిన వ్యక్తుల వివరాలను ఇప్పుడే చెప్పలేమని అధికారులు తెలిపారు. %వన్యప్రాణుల అభయారణ్యం లోపల ఉన్న భరతాపూర్ గ్రామానికి మూడు వైపులా నది ఉండడం, రోడ్డు సదుపాయం లేకపోవడంతో స్థానికులు పడవలపైనే ఆధారపడుతున్నారు. దీంతో ఈ ప్రాంతానికి చేరుకోవడం కష్టంగా ఉంటుందని అంటున్నారు. ఈ ప్రాంతంలో అడవి ఏనుగులు సైతం తరచుగా కనిపిస్తాయని అటవీ అధికారులు వెల్లడించారు.

## మొంథా ఎఫెక్ట్: తూర్పు తీర రాష్ట్రాలపై కేంద్రం సమీక్ష- అవసరమైన సాయం అందిస్తామని హామీ

మొంథా తుపాను నేపథ్యంలో తూర్పుతీర రాష్ట్రాల సంసిద్ధత చర్యలపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ సమీక్ష చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది. మరోవైపు ఒడిశాకు ఎలాంటి ప్రమాదం లేదని, ప్రస్తుత పరిస్థితికి ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝీ తెలిపారు.మొంథా తుపాను ప్రభావితమైన తూర్పు తీర రాష్ట్రాలకు అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తామని హామీ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ హామి ఇచ్చింది. అత్యవసర వైద్య సేవలు సమర్థవంతంగా అందించేందుకు కేంద్ర పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపింది. ఈ మేరకు ఆరోగ్య మంత్రిత్వశాఖ ఎక్స్ లో పోస్ట్ చేసింది.ఒడిశాకు ఎలాంటి ప్రమాదం లేదని, ముందస్తు జాగ్రత్తగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ తెలిపారు. మొంథా తుపాను ఎఫెక్ట్ కారణంగా ఇప్పటి వరకు 11,396 మందిని సురక్షిత ప్రాంతాలను తరలించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా 30 బృందాల ఒడిశా విపత్తు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఓడీఆర్ఎఫ్), ఐదు బృందాల ఎన్‌డీఆర్ఎఫ్ రక్షణ చర్యల కోసం మోహరించారని చెప్పారు. మంగళవారం రాత్రి పరిస్థితులను అంచనా వేసేందుకు స్పెషల్ రిలీఫ్ కమిషన్ కార్యాలయంలోని కంట్రోల్ రూంను సందర్శించారు. తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి సిద్ధతలో ఉందని సీఎం పునరుద్ఘాటించారు.'కంట్రోల్ రూమ్‌లో ఐఎండీ విడుదల చేసిన గ్రాఫికల్ చిత్రాను పరిశీలించాం. ఒడిశా పెద్దగా ప్రమాదంలో లేదు.

# తమిళనాడు సీఎం స్టాలిన్ లంచాలు తీసుకున్నారు

## -ఈడీ సంచలన రిపోర్ట్

చెన్నై (ప్రశ్న న్యూస్)తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై (ఎంఏడబ్ల్యూఎస్) శాఖలో 2,538 ప్రభుత్వ పదవులకు సంబంధించి 'క్యాష్ ఫర్ జాబ్స్' కుంభకోణం బయటపడిందని ఈడీ ప్రకటించింది. ఈ పదవుల ఆర్డర్లను ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆగస్టు 6న అధికారులకు అందజేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ మోసపూరిత ప్రక్రియలో పదవి ఒక్కటికి రూ.25 నుంచి 35 లక్షల వరకు లంచాలు సేకరించారని, మొత్తం రూ.888 కోట్ల మోసం జరిగిందని ఆరోపించింది. బ్యాంక్ మోసం కేసులో జరిగిన దాడుల సమయంలో ఈ విషయాలుతేలాయి. ఈడీ తమిళనాడు పోలీస్ చీఫ్‌కు 232 పేజీల రిపోర్ట్ పంపి, పరిశోధన చేయాలని కోరింది. విపక్షాలు సీబీఐ దర్యాప్తు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం ఈ ఆరోపణలను తిరస్కరిస్తోంది.

తమిళనాడు ఎంఏడబ్ల్యూఎస్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, జూనియర్ ఇంజనీర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ల వంటి 2,538 పదవుల భర్తీకి 2024 ప్రారంభంలో 1.12 లక్ష మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ పరీక్షలు అన్నా యూనివర్సిటీ 2024లో నిర్వహించింది. ఈడీ ప్రకారం, ఈ ప్రక్రియను రిగ్ చేసి కనీసం 150 అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయించారు.



ప్రతి పదవికి రూ.25 నుంచి 35 లక్షల వరకు లంచాలు సేకరించి, మధ్యవర్తుల ద్వారా బలమైన రాజకీయ నాయకులకు, వారి సన్నిహితులకు చేరవేశారు. మొత్తం 2,538 పదవులకు రూ.35 లక్షల చొప్పున లెక్కిస్తే, రూ.888 కోట్ల మోసం జరిగినట్లు ఈడీ అంచనా. ఈ మోసం వల్ల అర్హులైన అభ్యర్థుల కలలు దెబ్బతిన్నాయని, లంచాలు చెల్లించలేని వారు ఉద్యోగాలు కోల్పోయారని ఈడీ నివేదికలో పేర్కొన్నారు.

ఈడీ దర్యాప్తు మొదట ఎంఏడబ్ల్యూఎస్ మంత్రి కెఎన్ నెహ్రూ సోదరుడు ఎన్ రవిచంద్రన్ , అతని కంపెనీ ట్రూ వాల్యూ హెూమ్స్ (టీవీహెచ్) గ్రూప్‌కు సంబంధించిన బ్యాంక్ మోసం కేసు నుంచి ప్రారంభమైంది. ఈ కేసులో రూ.30 కోట్ల రుణాల విషయంలో చేసిన దర్యాప్తులో హవాలా లావాదేవీలు ,లంచాల చైన్ కూడా బయటపడ్డాయి. ఏడాది ముందు జరిగిన దాడుల సమయంలో ఈ ఆధారాలు సేకరించారు. ఏప్రిల్‌లో తమిళనాడు పోలీసులకు హెచ్చరిక పంపినప్పటికీ, చర్యలు తీసుకోలేదని ఈడీ ఆరోపిస్తోంది. (అక్టోబర్ 29 మానిటరీ లాండరింగ్ ప్రివెన్షన్ యాక్ట్ (పీఎంఎల్ఏ) సెక్షన్ 66(2) ప్రకారం, 232 పేజీల రిపోర్ట్ పోలీస్ చీఫ్‌కు లేఖ రాసి, పరిశోధన చేయాలని కోరింది. మోసపూరిత ప్రక్రియ మోడస్ ఆపరండీ, 150 అనర్హుల పేర్లు, లంచాల చైన్, మధ్యవర్తుల పాత్రలు ఇందులో వివరించారు.

ప్రధాన పాత్రధారులుగా మంత్రి నెహ్రూ సోదరుడు, సెక్రటరీలు పదవి ఆర్డర్లు అందజేసినవారిగా, ఈ మోసానికి సంబంధం ఉందని సీఎం స్టాలిన్ పేరునూ చేర్చారు. ఎంఏడబ్ల్యూఎస్ మంత్రి, సోదరుడు రవిచంద్రన్ ద్వారా ఈ మోసం చేశారని ఈడీ చెబుతోంది. విపక్షాలు ఈ మోసాన్ని 'డీప్-రూటెడ్ సిస్టమాటిక్ కరప్షన్'గా విమర్శిస్తున్నాయి. మాజీ తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె అన్నమలై, "స్టాలిన్ పాలిటిక్స్‌లో ఈ మోసం భాగం అని సీబీఐ దర్యాప్తునకు డిమాండ్ చేశారు. ఈడీ లేఖ ప్రకారం, తమిళనాడు పోలీసులు తక్షణమే దర్యాప్తు చేపట్టాలి. ఈ మోసం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది, ముఖ్యంగా 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో. బీజేపీ, ఏఐఏడీఎంకే వంటి విపక్షాలు ఈ విషయాన్ని పెద్దగా ప్రచారం చేస్తున్నాయి.

# ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుంటా: విజయ్ కుమార్ గౌడ్

### రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే డీజిఎం కార్యాలయం ముందు ధర్నాకు దిగుతాం

అంబర్ పేట (ప్రశ్న న్యూస్)అంబర్ పేట డివిజన్ లో గత 20 రోజులుగా వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ముఖ్యంగా హైమత్‌నగర్, ప్రాంతంలో నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,ఈ విషయం తెలుసుకున్న అహ్మద్‌నగర్ వాసులు మరియు బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తక్షణమే ఈ అంశాన్ని అంబర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ కి తెలియజేశారు. వెంటనే కార్పొరేటర్ లైన్‌మన్ మహేష్, సతీష్‌లతో కలిసి హైమత్‌నగర్ వివిధ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ అంబర్పేట డివిజన్లో వివిధ కాలనీలలో నీటి సరఫరా తక్కువగా జరుగుతుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రెండు రోజులలో ఈ నీటి సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలతో పాటు బిఆర్ఎస్ సీనియర్ లీడర్ మొహమ్మద్ మోసిన్, యూత్ లీడర్ మొహమ్మద్ అజర్ తో కలిసి డిజిఎం



కార్యాలయాన్ని ముట్టడించి ధర్నాకు దిగుతాం అని హెచ్చరించారు. అలాగే, నీటి పైప్‌లైన్‌ను మార్చడంతో పాటు నీటి సరఫరా సమయాలను కూడా మార్పు చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రజలకు త్వరితగతిన నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, హైమత్‌నగర్ సొసైటీ జాయింట్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్, సభ్యులు మొహమ్మద్ యూనుస్, ఎంఐఎం పార్టీ మహమ్మద్ అజార్, హైమత్‌నగర్ సభ్యులు బాబా గౌస్ పాషా, మొహమ్మద్ నిజాముద్దీన్, జాకీర్ హుస్సేన్, హుస్సేన్, మహమ్మద్ షబ్బీర్, మొహమ్మద్ నజీర్, మొహమ్మద్ వాజిద్, మొహమ్మద్ అన్సారీ, మొహమ్మద్ సోహెల్ మరియు స్థానిక వాసులు పాల్గొన్నారు.

# తొలి విడత బరిలో ఇద్దరు డిప్యూటీ సీఎంలు, 14మంది మంత్రులు- వీరి ప్లస్‌లు, మైనస్‌లు

రాశీశ్రీశ్రీం% : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో ఇద్దరు డిప్యూటీ సీఎంలు సహా 16 మంది మంత్రుల భవితవ్యం తేలనుంది. నవంబరు 6న 121 అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ జరగనుండగా, ప్రధానమైన 16 సీట్ల వైపే అందరి చూపులు ఉన్నాయి. వీటిలో 11 చోట్ల బీజేపీ మంత్రులు, 5 చోట్ల జేడీయూ మంత్రులు పోటీ చేస్తున్నారు. ఈ జాబితాలో డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా కూడా ఉన్నారు. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్న స్థానంలోనూ తొలివిడతలోనే ఓటింగ్ జరగనుంది. రాష్ట్ర మంత్రుల భవితవ్యం ఎలా ఉండబోతోంది? వారి ప్లస్‌లు, మైనస్‌లు ఏమిటి? ఆయా సీట్లలో ఫలితాలను ఏయే అంశాలు ప్రభావితం చేయబోతున్నాయి? ఈ కథనంలో తెలుసుకుందాం.

డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి : తారాపుర్

బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. తొలిసారిగా ఆయన సొంత జిల్లా ముంగేర్‌లోని తారాపుర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ స్థానంతో సామ్రాట్ చౌదరి తల్లిదండ్రులకు బలమైన బంధం ఉంది. ఆయన తండ్రి శకుని చౌదరి 23 ఏళ్ల పాటు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా సేవలు అందించారు. 1985 నుంచి 2015 మధ్యకాలంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, సమతా పార్టీ, ఆర్‌జేడీ, హిందుస్థానీ అవామ్ మోర్చాల నుంచి శకుని చౌదరి ఎన్నికయ్యారు. శకుని చౌదరి సతీమణి, సామ్రాట్ చౌదరి తల్లి పార్వతీదేవి కూడా తారాపుర్ స్థానం నుంచి మూడేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.

2019లోనే బీజేపీలో శకుని చౌదరి జాయిన్ అయ్యారు. గత 30 ఏళ్లలో ఒక్కసారి కూడా ఈ సీటును బీజేపీ గెలవలేదు. 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ తారాపుర్ నుంచి జేడీయూ పార్టీ అభ్యర్థే గెలిచారు. డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి కోసం ఈ సీటును బీజేపీకి జేడీయూ ఇచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆయనకు ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. తారాపుర్‌లో వారి కుటుంబ రాజకీయ పట్టునూ నిలుపుకోగలుగుతారు. ఈ స్థానం నుంచి మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఆర్‌జేడీ నుంచి ప్రధాన పోటీని సామ్రాట్ ఎదుర్కొంటున్నారు.

డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా : లఖీసరాయ్

బిహార్ రెండో డిప్యూటీ సీఎం, బీజేపీ నేత విజయ్ కుమార్ సిన్హా లఖీసరాయ్ నుంచి మరోసారి పోటీ చేస్తున్నారు. 2010 నుంచి ఈ స్థానంలో విజయ్ కుమార్ సిన్హాయే గెలుస్తూ వస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకత ప్రభావం ఆయనపై పడుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ గెలుపు మార్గం చాలా క్లిష్టతరంగా ఉంది. అసెంబ్లీ నియోజకవర్గంలోని అధికార కూటమిలో ఉన్న పలువురు నేతలు విజయ్ కుమార్ సిన్హాను వ్యతిరేకిస్తున్నారు. ఈ అసమ్మతిని చల్లార్చడానికి ఇటీవలే బీజేపీ పెద్దలు ప్రయత్నాలు చేశారు. ఈ సవాళ్లను ఎదురీది ఆయన గెలిస్తే, బీజేపీలో విజయ్ కుమార్ సిన్హా స్థాయి మరింత పెరుగుతుంది. మళ్లీ ఉప ముఖ్యమంత్రి ఛాన్స్ దక్కుతుంది.

ఆరోగ్యశాఖ మంత్రి మంగళ్ పాండే : సివాన్

బిహార్ ఆరోగ్యశాఖ మంత్రి మంగళ్ పాండే ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్సీగా ఉన్నారు. తొలిసారిగా ఆయన సివాన్ స్థానం నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. సివాన్ అనేది మంగళ్ పాండే సొంత జిల్లా. ఆరోగ్యశాఖ మంత్రిగా రాష్ట్రానికి అందించిన సేవలే తనను గెలిపిస్తాయని ఆయన అంటున్నారు. ఈ ఎన్నికల్లో మంగళ్ పాండే గెలిస్తే, ఆయన మంత్రి కాకుండా ఎవరూ ఆపలేరు. రాష్ట్రం నుంచి కేంద్ర స్థాయి వరకు బీజేపీలో ఆయనకు బలమైన పట్టు ఉంది. సీఎం నీతీశ్ కుమార్‌తోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే కీలకమైన ఆరోగ్యశాఖను మంగళ్ పాండేకు కేటాయించారు.

రహదారుల శాఖ మంత్రి నితిన్ నవీన్ : బంకీపుర్

బిహార్ రహదారుల నిర్మాణ శాఖ మంత్రి నితిన్ నవీన్ బంకీపుర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ స్థానం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆయన హ్యాట్రిక్ కొట్టారు. 2006 అసెంబ్లీ ఉప ఎన్నికలో, 2010, 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో నితిన్ నవీన్ గెలిచారు. ఈయన తండ్రి నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా బీజేపీ సీనియర్ నేత. 1995, 2000, 2005 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బంకీపుర్ ఎమ్మెల్యే అయిన రికార్డు నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా సొంతం. మొత్తం మీద ఈ స్థానంలో నితిన్ నవీన్ కుటుంబానికి బలమైన పట్టు ఉంది. సామాజిక, కుల సమీకరణాలు సైతం ఆయనకు అనుకూలంగా ఉన్నాయి. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఈజీగా గెలిచే అవకాశాలు ఉన్నాయి.

మంత్రి శ్రవణ్ కుమార్ : నలంద

సీఎం నీతీశ్ కుమార్ అత్యంత సన్నిహితుల్లో మంత్రి శ్రవణ్ కుమార్ ఒకరు. ఈయన జేడీయూ పార్టీ తరఫున నలంద స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. నలంద అసెంబ్లీ స్థానంపై సీఎం నీతీశ్‌కు వ్యక్తిగతంగా బలమైన పట్టు ఉంది. ఈ అంశం మంత్రి శ్రవణ్‌కు కలిసి రానుంది. విజయాన్ని మరింత ఈజీ చేయనుంది.

మంత్రి విజయ్ కుమార్ చౌదరి : సరాయ్ రంజన్

సరాయ్ రంజన్ అసెంబ్లీ స్థానం నుంచి జేడీయూ తరఫున మంత్రి విజయ్ కుమార్ చౌదరి పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ముమ్మర ప్రచారం చేస్తున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో టఫ్ ఫైట్ నడుమ ఆయన గెలిచారు. ఈ సారి కూడా పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఒకవేళ గెలిస్తే రాష్ట్ర ప్రభుత్వంలో మరోసారి ప్రధాన పాత్ర దక్కుతుంది.

మంత్రి మహేశ్వర్ హజారీ : కళ్యాణ్‌పుర్

రాష్ట్ర మంత్రి మహేశ్వర్ హజారీ ఈసారి వింత పరిస్థితిని, విభిన్న సవాల్‌ను ఎదుర్కొంటున్నారు. ఈయన జేడీయూ తరఫున కళ్యాణ్‌పుర్ స్థానం నుంచి మరోసారి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో మహేశ్వర్ హజారీ కుమారుడు సన్నీ హజారీ కాంగ్రెస్‌లో చేరిపోయి, సమస్తిపుర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీచేశారు. జేడీయూ పార్టీకే చెందిన మరో రాష్ట్ర మంత్రి అశోక్ చౌదరి కుమార్తె శాంభవి చౌదరి ఎల్‌జేపీ తరఫున సమస్తిపుర్ లోక్‌సభ బరిలోకి దిగారు. సన్నీ హజారీ, శాంభవి చౌదరి మధ్య హెూరాహెూరీ పోటీ జరిగింది. చివరకు శాంభవి చౌదరి గెలిచారు. కుమారుడు వేరే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేయడంతో, కళ్యాణ్‌పుర్ అసెంబ్లీ స్థానంపై మహేశ్వర్ హజారీకి పట్టు సడలింది. ఆ పట్టును తిరిగి సాధించి, ఈసారి ఎన్నికల్లో గెలవడం అనేది ఆయనకు పెద్ద సవాల్‌గా మారింది.

# అయ్యాప్ప చరిత్ర







## "ప్రజా ప్రశ్న " ప్రత్యేక కథనం...మేడ్చల్

## ప్రతినిధి చిన్న

అయ్యప్ప హిందూ దేవతలలో ఒకడు. ఈయనను హరిహరసుతుడని, మణికంఠుడని కూడా పిలుస్తారు. అయ్యప్ప పూజా సాంప్రదాయం అధికంగా దక్షిణ భారతదేశంలో ఉంది. అయ్య (= విష్ణువు), అప్ప (= శివుడు) అని పేర్ల సంగమం తో 'అయ్యప్ప' నామం పుట్టింది. మహిషి అనే రాక్షసిని చంపి అయ్యప్ప శబరిమలై లో వెలిశాడు. కేరళలోని శబరిమలై హిందువుల ప్రధాన యాత్రా స్థలాలలో ఒకటి. శశబరిమలైలో అయ్యప్పను బ్రహ్మచారిగా పూజిస్తారు. బరిమలైలోని ప్రధాన దేవాలయమే కాకుండా అనేక దేవాలయాలున్నాయి. కేరళలోనే "కుళతుపుళ"లో ఇతనిని బాలుని రూపంలో అర్చిస్తారు. "అచ్చన్ కోవిల్"లో పుష్కల, పూర్ణ అనే దేవేరులసమేతుడైన అయ్యప్పను పూజిస్తారు. శబరిమలైలోని అయ్యప్ప సన్నిధికి యేటా ఐదుకోట్లమంది భక్తులు దర్శనార్థులై వెళుతుంటారు

జనన కారణము :

అయ్యప్ప జననము సరిగా ఎవరికీ తెలీదు. ఎన్నో కథలలో కొన్నింటిని మతపెద్దలు ప్రచారములో పెట్టేరు . .క్షీరసాగరమథనం అనంతరం దేవతల కు, రాక్షసుల కు అమృతం పంచేందుకు విష్ణువు మోహినిగా అవతారం దరించి కార్యం నిర్వహిస్తాడు. తరువాత అదేరూపంలో విహరిస్తున్న మోహినిని చూసి శివుడు ఆమె పట్ల ఆకర్షింపబడతాడు.


భస్మాసురుడు అనే రాఖసుడు శివుని కై తపస్సు చేసి తానూ ఎవరి తలపై చేసి వేస్తే వారు భస్మము అయిపోయేతట్లు వారము పొంది ... తాను పొందిన వరకు పనిచేయునది, లేనిది పరీక్ష నిమిత్తము శివుని తలపై నే చేయి వేయుటకు పూనుకొనగా చావు భయము తో శివుడు పారిపోయి

గురివింద గింజ లో దాక్కొనెను . శివుని రక్షించే కార్యములో విష్ణువు 'మోహినీ ' రూపము ఎత్తి భస్మాసుర వధ గావించెను .

ఏది ఏమైనా ... వారి కలయికతో శివకేశవుల తేజస్సుతో ధనుర్మాసము, 30వ రోజు శనివారం, పంచమి తిథి, ఉత్తరా నక్షత్రం వృశ్చికా లగ్నమందు శాస్త(అయ్యప్ప) జన్మించాడు. ఇతడు శైవుల కు, వైష్ణవుల కు ఆరాధ్య దైవం. తండ్రియైన జగత్పతి ఆజ్ఞ ప్రకారము పంపా సరోవర తీరప్రాంతంలో మెడలో మణిమాలతో శిశురూపంలో అవతరించాడు ధర్మశాస్త. అయ్యప స్వామి. ఇలా హరి హరులకు బిడ్డ పుటుటకు కారణముంది. మహిష ను సంహరించాదానికే ...

కు కారణముంది. మహిష ను సంహరించాదానికే ఈ మహిష ఎవరు ?.

పూర్వము త్రిమూర్తుల అంశ తో జన్మించిన దత్తాత్రేయుడు .. ఆ త్రిమూర్తుల భార్యలైన – సరస్వతి, లక్ష్మీ, పార్వతి ల అంశతో జన్మించిన 'లీలావతి'ని పెళ్లి చేసుకుంటాడు . లోకోద్ధారణ ముగిశాక అవతారము చాలిద్దామని దత్తాత్రేయుల వారు అంటే ... మరికొంతకాలము ఇక్కడే సుఖిద్దామని భార్య కోరగా, దత్తునకు కోపము వచ్చి" మహిషి " గా జన్మించమని శపిస్తాడు . శక్తి స్వరుపిని అయిన లీలావతి భర్తను "మహిష " గా పుట్టుదురుగాక అని ప్రతి శాపముతో ఇద్దరు రంబాసురుడు అనే రాక్షసుడు కి యక్షకి దత్తుడు మహిషాసురుడు గాను, కరంబాసురుడు అనే రాక్షసుడుకి లీలావతి మహిషి గాను జన్మించిరి . మహిసాసుర మర్దిని తో (దుర్గాదేవి ) మహిసాసురుడు చనిపోగా మహిషి తపమాచరించి బ్రహ్మ వద్ద ఎన్నో వరాలు పొంది చివరికి చావు ఉండకూడదని వారము అడుగుతుంది. పుట్టిన వానికి గిట్టక తప్పదు అని ఇంకో వారము కోరుకోమంటాడు బ్రహ్మ . హరి హర సుతుని చేతిలో తప్ప మరెవరి చేతి లో చావు లేకుండా వరము కోరిననది. హరి హరులు వివాహమాడారు. గదా .. వారికి బిడ్డ పుట్టాడనే తెలివితో కోరుకున్నదీ వరము . తీరా అయ్యప్ప జన్మతో మహిష మరణిస్తుంది .



**మహిషి వధ**

అడవిలో నారదుడు మహిషిని కలిసి అయ్యప్పను గురించి నిన్ను చంపేందుకు ఒక రాజకుమారుడు వస్తున్నాడు అని హెచ్చరిస్తాడు. మహిషి గేదె రూపంలో అయ్యప్పను చంపడానికి వెళుతుంది. వీరి యిద్దరి మధ్య జరిగే యుద్ధాన్ని వీక్షించేందుకు సమస్త దేవతలు అదృశ్యరూపంలో వస్తారు. ఈ సమయంలో అయ్యప్ప ఒక కొండపైకి ఎక్కి తాండవం చూస్తూ మహిషిని ఎదిరించాడు. అయ్యప్ప మహిషిల మధ్య జరిగే భీకరయుద్ధంలో చివరిగా మహిషిని నేలపై విసిరికొడతాడు ఆ దెబ్బకి గేదె రూపంలో ఉన్న మహిషి మరణిస్తుంది. దేవతలంతా ఆయనను స్తుతిస్తూ ఆయన ముందుకు వస్తారు. అప్పుడు శ్రీ అయ్యప్ప ఇంద్రునితో దేవేంద్రా! నేను చిరుతపులి పాలు తెచ్చే నెపంపై యిలా వచ్చాను. కాబట్టి మీరందరూ చిరుతలై నాకు తోడ్పడండి అని అడుగుతాడు. ఆయన కోరికపై అందరు చిరుతపులులుగా మారిపోయారు. ఇంద్రుడు స్వయంగా అయ్యప్పకు వాహనమైన చిరుతగా మారిపోయాడు. చిరుతల దండుతో అయ్యప్ప తన రాజ్యం చేరుతాడు.

**అయ్యప్ప చరితము..**

హరి హర పుత్రుడైన అయ్యప్ప పందల రాజ్యాన్ని పాలించే

"రాజషేఖరపాన్ద్యుడు "నకు పంపానదీ తీరాన లభిస్తాడు . సర్పం నీడన పవళించి ఉన్న అతనికి " మణికంఠుడు " అని పేరు పెట్టి విద్యా బుద్ధులు నేర్పిస్తాడు.

మనికంటుడు అనగా మన అయ్యప్ప స్వామి .. గురుకులం లో చదువుకునే రోజుల్లో వారి గురువు ఎడల్ అత్యంత భక్తీ శ్రద్దలతో వుండేవాడు . సాక్షాత్తు భగవంతుడైనప్పటికీ గురువు ద్వార సకల విద్యలు నేర్చుకున్నాడు. అయితే గురుదక్షిణగా గురువు కోరికపై అంధుడు, మూగావాడైన ఆయన పుత్రునికి మాట, దృష్టి ప్రసాదించి తన గురుభక్తిని చాటుకున్నాడు . ప్రజలను భయభ్రాంతులకు లోను చేస్తున్న "వానరుడనే " బందిపోటు దొంగను ఓడించి అతనికి దివ్యత్వాన్ని బోధించాడు

తండ్రి అప్పజేప్పబోయిన సింహాసనాన్ని త్యజిస్తాడు మనికంటుడు . ఆయన కోరికమేర తను బాణం వేసిన చోట ఓ ఆలయం నిర్మించి ఇచ్చేందుకు ఒప్పుకుంటాడు తండ్రి . అదే

శబరిమల ఆలయము . అందులో మనికంటుడు అయ్యప్ప స్వామి గా అవతరిచాడు .

ఎవరైతే నియమ నిష్టలతో సేవించి "పదునేట్టాంపడి " నెక్కి దర్శిస్తారో వారికి ఆయురారోగ్య ఇష్వర్యాలను పర్సాదిస్తాడు . మాటలు రాణి వారికి మాటలు వచ్చే మహిమాన్వితమైన ప్రదేశమిది . చూపులేనివారికి చూపునిచ్చే కన్నుల పండువైన ప్రదేశమిది . భగవంమహిమ కలిగిన శబరిమలై లో గల దివ్య ఔషధాల వనములికా పరిమళ ప్రభావం తో కూడిన ప్రాణవాయువును పీల్చగానే ఎంతటి అనారోగ్యమైనా చక్కబడుతుంది . సంతానము, సౌభాగ్యము, ఆరోగ్యము, ఐశ్వర్యము మొదలైన కోరిన వరాలనిచ్చే స్వామి అయ్యప్ప .

**శబరిమలై ఆలయము..**

ఈ ఆలయము ఇదు శాస్త్రాలయాల తో ప్రసిద్ధిచెందినది . అరణ్యాల మధ్య లో శబరిమలైకి ఎదురుగా ఉన్న" పొన్నంబల " మేడలో అయ్యప్ప స్వామి " జీవన్ముక్తుని " గా ఉంటాడు . శబరిమలై అంటే శబరి యొక్క పర్వతము అని అర్ధం.

**దేవాలయ నిర్మాణము..**

అంతట అయ్యప్ప ఈ పర్వతముపై కల అయ్యప్పస్వామి దేవాలయము భారతదేశ ప్రసిద్ధి చెందిన, అధిక జనసమ్మర్ధం కలిగిన దేవాలయాలలో ఒకటి. ఈ దేవాలయమునకు మాలధారణ చేసుకొని నలుభైఒక్క రోజు నియమాలను పాటించిన భక్తులు కార్తీకమాసం మరియు సంక్రాంతి సమయాలలో విపరీతంగా వస్తారు. అయ్యప్ప మాల ధారణ దక్షిణ భారతదేశము లోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మరియు మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాలలో అధికంగా కలదు.

పూజా విధానాలు:

**అయ్యప్ప స్వామి సంపూర్ణ పూజా విధానం**

**"ఇరుముడి అంటే ఏంటి.?**

నిత్య పూజా క్రమంలో గాని, దేవాలయానికి వెళ్ళి గాని అయ్యప్పను దర్శించుకోవడం ద్వారా గాని అయ్యప్పను పూజించడం సాధారణంగా ఇతర దేవుళ్ళ పూజలాగానే ఉంటుంది. అయితే దీక్ష తీసుకొని అయ్యప్ప దర్శనం కోసం వెళ్ళడానికి కఠినమైన నియమాలను అనుసరిస్తూ ప్రతిదినమూ చేసే భజన పూజాది కార్యక్రమాలలో కొంత వెశిష్యం

చేసే భజన పూజాది కార్యక్రమాలలో కొంత వైశిష్ట్యం కనిపిస్తుంది.

**దీక్ష, మాల, నియమాలు..**

భక్తులు కార్తీకమాసం నుండి దాదాపు మార్గశిర పుష్య మాసాల వరకు దృఢమైన నియమాలను ఆచరిస్తూ ఉంటారు. ఐహికమైన సౌఖ్యాలను పరిత్యజించడం, మద్య మాంస ధూపమపానాది వ్యసనాలకు దూరంగా ఉండడం, స్వామి చింతనలో స్వామి భక్తులతో సమయం గడపడం, సాత్విక జీవనం అవలంబించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు. వీరి దినచర్య తెల్లవారు ఝామున లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలవుతుంది. నల్లని వస్త్రాలు, తులసిమాల, నుదుట విభుదిపై గంధం బొట్టు ధరిస్తారు. దినంలో అధిక భాగం పూజ భజనాది కార్యక్రమాలలో గడుపుతారు. కటికనేల మీద పడుకొంటారు. అందరినీ "స్వామి" అని సంబోధిస్తారు. దుర్భాషణాలకు దూరంగా ఉంటారు. ఇలా ఒక మండలం పాటు నియమాలతో గడుపుతారు. ఇలా అయ్యప్ప స్వామి

దీక్షకు ఒక స్పష్టమైన, కొంత క్లిష్టమైన విధానం రూపు దిద్దుకొంది.

దీక్ష తీసుకోవాలనుకొనే భక్తుడు గురుస్వామి (సీనియర్ స్వామి) వద్దనుండి ఉపదేశంతో మాలను ధరిస్తాడు. మాలా ధారణ అనంతరం తన మనస్సునూ, శరీరాన్ని భగవంతునికి అంకితం చేయాలి. అందరినీ భగవంతుని రూపాలుగా భావించాలి. అయ్యప్ప శరణు ఘోషను విడువకూడదు. నిత్యం భజన కార్యక్రమంలో పాల్గొనాలి.

**భజన**

**"పడిపూజ**

**హరివరాసనం**

అయ్యప్ప పూజ చివరిలో "హరివరాసనం" లేదా "శ్రీ హరిహరాత్మజాష్టకం"గానం చేయడం ఒక సంప్రదాయం. శబరిమల ఆలయంలో రాత్రిపూట మందిరం మూసేముందు ఈ స్తోత్రాన్ని పాడుతారు. ఇదే విధానాన్ని ఇతర తాన్ని పాడుతారు. ఇదే విధానాన్ని ఇతర ఆలయాలలోను, ఉత్సవాలలోను, పూజలలోను పాటిస్తున్నారు. ఈ స్తోత్రాన్ని "కుంబకుడి కులతూర్ అయ్యర్" రచించాడు. 1955లో స్వామి విమోచనానంద ఈ స్తోత్రాన్ని శబరిమలలో పఠించాడు. 1940, 50 దశకాలలో ఇది నిర్మానుష్యమైన కాలంలో వి. ఆర్. గోపాలమీనన్ అనే భక్తుడు సన్నిధానం సమీపంలో నివశిస్తూ ఉండేవాడు. మందిరంలో హరివరాసనాన్ని స్తోత్రం చేస్తూ ఉండేవాడు. ఆ అరణ్యప్రాంతంలో వన్యమృగాలకు భయపడేవాడు కాదు. అప్పట్లో "ఈశ్వరన్ నంబూద్రి" అనే అర్చకుడు ఉండేవాడు. తరువాత గోపాలమీనన్ శబరిమల నుండి వెళ్ళిపోయాడు. అతను మరణించాడని తెలిసినపుడు చింతించిన ఈశ్వరన్ నంబూద్రి ఆరోజు ఆలయం మూసివేసే సమయంలో "హరివరాసనం" స్తోత్రం చదివాడు. అప్పటినుండి ఈ సంప్రదాయం కొనసాగుతున్నది.

హరవరాసనం చదువుతున్నపుడు గర్భగుడిలో ఒక్కొక్కదీపం కొండెక్కిస్తారు. చివరికి ఒక్క రాత్రిదీపం మాత్రం ఉంచుతారు. చివరికి ఒక్క రాత్రిదీపం మాత్రం ఉంచుతారు. ఈ శ్లోకం నిద్రపోయేముందు అయ్యప్పకు జోలవంటిది. శ్లోకం అయిన తరువాత నమస్కారం చేయవద్దని, "స్వామి శరణు" అని చెప్పుకోవద్దని చెబుతారు. ఈ స్తోత్రంలో 8 శ్లోకాలున్నాయి.

**మొదటి శ్లోకం –**

హరివరాసనమ్ విశ్వమోహనమ్ హరిదధీశ్వరమ్ ఆరాధ్యపాదుకమ్ అరివిమర్దనమ్ నిత్యనర్తనమ్ హరిహరాత్మజమ్ దేవమాశ్రయే

శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్పా శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్పా

**శబరిమల యాత్ర..**

దీక్ష స్వీకరించి నియమాలతో మండలం గడిపిన భక్తులు శబరిమలై యాత్ర చేస్తారు. ఈ దీక్ష స్వామి సన్నిధాన సందర్శనంతో ముగుస్తుంది. శబరిమల కేరళలోని పత్తినంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల ప్రాంతం క్రిందకు వస్తుంది. గుడి సముద్ర మట్టం నుంచి సుమారు 3000 అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు మరియు 18 కొండల మధ్య కేంద్రీకృతమై ఉంటుంది. ఇక్కడికి యాత్రలు నవంబర్ నెలలో ప్రారంభమై జనవరి నెలలో ముగుస్తాయి. మండల పూజ (నవంబర్ 17), మకరవిళక్కు (జనవరి 14) ఈ యాత్రలో ప్రధాన ఘట్టాలు. జనవరి 14 వ రోజును ఆలయంలో మకర జ్యోతి దర్శన మిస్తుంది. మిగతా అన్ని రోజుల్లోనూ గుడిని మూసే ఉంచుతారు. కానీ ప్రతీ మళయాళ నెలలో ఐదు రోజుల పాటు తెరచియుంచుతారు.

**ఎరుమేలి..**

శబరిమలై యాత్ర "ఎరుమేలి"తో మొదలవుతుంది. ఎరుమేలిలో "వావరు స్వామి"ని భక్తులు దర్శించుకొంటారు. (అయ్యప్ప పులిపాలకోసం అడవికి వెళ్ళినపుడు అతనిని అడ్డగించిన ఒక దొంగ అనంతరం స్వామి సన్నిహిత భక్తునిగా మారాడు. అతడే వావరు స్వామి. "నన్ను దర్శించుకోవాలని

మారాడు. అతడే వావరు స్వామి. "నన్ను దర్శించుకోవాలని వచ్చిన భక్తులు ముందుగా నిన్ను దర్శించుకొంటారు" అని అయ్యప్ప వావరుకు వరమిచ్చాడట. ఈ వావరు స్వామి ఒక ముస్లిం కులస్తుడు. ఈ వావరు ఇక్కడ కొలువున్నది కూడా ఒక మసీదులోనే) దర్శనానంతరం భక్తులు వావరుస్వామి చుట్టూ రకరకాల వేషధారణతో "పేటై తులాల" అనే నాట్యం చేస్తారు. (మహిషితో యుద్ధం చేసేటపుడు అయ్యప్ప చేసిన తాండవం పేరు "పేటై తులాల"). ఈ ఎరుమేలి వద్ద ఉన్న "ధర్మశాస్త" ఆలయంలో అయ్యప్ప స్వామి ధనుర్బాణధారియై ఉంటాడు. ఇక్కడ వినాయకుడు కూడా కొలువై ఉంటాడు. ఈయనను "కన్నెమూల గణపతి" అని అంటారు. ఇక్కడ భక్తులు కొబ్బరికాయ కొడతారు.

**పాదయాత్ర..**

ఇక్కడినుండి భక్తుల పాదయాత్ర మొదలవుతుంది. పాదయాత్రకు రెండు మార్గాలున్నాయి. "పెద్ద పాదం" అనేది కొండలమధ్య దట్టమైన అరణ్యంలో ఉన్న కాలిబాట. ఇది ఎనభై కిలోమీటర్ల దారి. దారిలో పెరుర్తోడు, కాలైకట్టి అనే స్థలాలున్నాయి. (మహిషితో అయ్యప్పస్వామి యుద్ధం చేస్తుండగా కాలైకట్టివద్దనుండి శివకేశవులు యుద్ధాన్ని చూశారట). ఇక్కడికి కొద్ది దూరంలోనే అళదా నది (మహిషి కార్చిన కన్నీరు నదీరూపమైందట) ఉంది. ఈ నదిలో స్నానం

చేసి భక్తులు నదినుండి ఒక రాయిని తీసుకు వెళతారు. ఆ రాతిని "కళిద ముకుంద" (మహిషి కళేబరాన్ని పూడ్చిన చోటు) వద్ద పడవేస్తారు. తరువాత యాత్ర ముందుకు సాగి పెరియానపట్టమ్, చెరియానపట్టమ్ అనే స్థలాలగుండా పంబ నది చేరుకొంటుంది. అక్కడే "పంబ" అనే గ్రామం కూడా ఉంది. ఇక్కడినుండి స్వామి సన్నిధానానికి ఏడు కిలోమీటర్ల దూరం.

చిన్నపాదం మార్గంలో బస్సులు కూడా తిరుగుతాయి. బస్సులపై పంబానది వరకు చేరుకోవచ్చు. చివరి ఏడు కిలోమీటర్లు మాత్రం కాళినడకన వెళ్ళాలి.

**సన్నిధానం..**

భక్తులు పంబానదిలో స్నానం చేసి "ఇరుముడి"ని తలపై పెట్టుకొని అయ్యప్ప శరణు ఘోషతో "నీలిమలై" అనే కొండ మార్గం ద్వారా ప్రయాణిస్తారు. కన్నెస్వాములు (తొలిసారి దీక్ష

ద్వారా ప్రయాణిస్తారు. కన్నెస్వాములు (తొలిసారి దీక్ష తీసుకొన్నవారు) తమతో తెచ్చిన ఒక బాణాన్ని దారిలో "శరమ్ గుత్తి" అనే చోట ఉంచుతారు. ఇక్కడినుండి అయ్యప్ప సన్నిధానంకు ఒక కిలోమీటర్ దూరం ఉంటుంది.

సన్నిధానం వద్ద ఉన్న 18 మెట్లను "పదునెట్టాంబడి" అంటారు. 40 రోజులు దీక్ష తీసుకొని ఇరుముడి ధరించినవారు మాత్రమే ఈ మెట్లు ఎక్కేందుకు అర్హత కలిగి ఉంటారని కథనం. ఒక్కో మెట్టుకు ఒక్కో అధిష్టాన దేవత ఉంటుంది. సన్నిధానానికి, 18 మెట్లకు నమస్కరిస్తూ స్తోత్రాలు పఠిస్తూ మెట్లను ఎక్కుతారు. ఈ ఆళయంలో స్వామి కొలువైన సందర్భంగా 18 వాయిద్యాలను మ్రోగించారట.

సన్నిధానంలో "పానవట్టం"పైన అయ్యప్ప కూర్చుని ఉన్న భంగిమలో దర్శనమిస్తాడు. స్వామియే శరణం అయ్యప్ప స్వామి కూర్చున్న తీరు శివలింగాన్ని తలపిస్తుందని. ఒంపు తిరిగిన ఎడమచేయి మోహిని అవతారాన్ని తెలియజేస్తుందని చెబుతారు.

# డ్రగ్స్ కట్టడికి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వినూత్న పంథా- ఒట్టన్ తుల్లాల్‌తో ప్రచారం- ఏడేళ్లలో 654 ప్రదర్శనలు

: మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టడం, డ్రగ్స్‌ను తీసుకోవడం వల్ల వచ్చే అనారోగ్య, చట్టపరమైన సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేరళకు చెందిన అసిస్టెంట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయరాజ్ వినూత్న పంథాను ఎంచుకున్నారు. కేరళ శాస్త్రీయ కళ ఒట్టన్ తుల్లాల్‌ను ఉపయోగించి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. ఎర్నాకుళంలోని మట్టన్ చేరి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జయరాజ్ గత ఏడేళ్లలో 654 వేదికలలో మాదకద్రవ్య వ్యతిరేక ఊట్టంతుల్లాల్ప దర్శనలను ఇచ్చారు. దీంతో డ్రగ్స్ కట్టడి కోసం కృషి చేస్తున్న జయరాజ్‌పై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఒట్టన్ తుల్లాల్ అనేది కేరళకు చెందిన ఒక శాస్త్రీయ ప్రదర్శన కళారూపం. దీన్ని ఒక్కరే ప్రదర్శిస్తారు. ఇది నృత్యం, సంగీతం, కథనాన్ని కలిపి సామాజిక సమస్యలను విమర్శించే హాస్యభరితమైన, వ్యంగ్య ప్రదర్శనలకు ప్రసిద్ధి చెందింది. అందుకే ఒట్టన్ తుల్లాల్‌ను ఉపయోగించి డ్రగ్స్ కు వ్యతిరేకంగా జయరాజ్ ప్రదర్శనలు చేస్తూ ప్రజల్లో అవహగాన కల్పిస్తున్నారు. అలాగే ఒట్టన్ తుల్లాల్ కోసం జయరాజ్ స్వయంగా ఓ పాట రాశారు. ఈ క్రమంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో ఆయనకు ప్రతి దశలోనూ సానుకూల స్పందన లభిస్తోంది. పిల్లలు కూడా ఒట్టన్ తుల్లాల్ ద్వారా డ్రగ్స్ అవగాహన చేపట్టడాన్ని ఇష్టపడుతున్నారు)కాగా, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ఒట్టన్ తుల్లాల్ ద్వారా చేపట్టాలని కేరళ ఎక్సైజ్ శాఖ ఆలోచించింది. అయితే ఒట్టన్ తుల్లాల్‌ను ఎక్సైజ్ అధికారే ప్రదర్శిస్తే ఈ అవగాహన కార్యక్రమం మరింత ప్రభావవంతంగా ఉంటుందని భావించింది. ఈ క్రమంలో ఉన్నతాధికారులు, సహచరుల ప్రోద్భలంతో జయరాజ్ ఒట్టన్ తుల్లాల్‌ను ప్రదర్శించారు. కాగా, ఒట్టన్ తుల్లాల్ నేర్చుకోవడానికి దీర్ఘకాలిక అధ్యయనం, శిక్షణ అవసరం. కానీ జయరాజ్ కొన్ని రోజుల్లోనే వాయలార్ సంతోశ్ అనే గురువు దగ్గర ఒట్టన్ తుల్లాల్ నేర్చుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా దాన్ని ప్రదర్శించి అందరి మన్ననలు అందుకున్నారు.

"సామాజిక సమస్యలను సాధారణ ప్రజలకు సరళంగా, వినోదాత్మకంగా తెలియజేయడానికి ఒట్టన్ తుల్లాల్ ఒక శక్తివంతమైన సాధనంగా నేను గుర్తించాను. దీని





ప్రత్యేకతను కోల్పోకుండా పద్ధతి ప్రకారం ప్రదర్శించాను. అలాగే డ్రగ్స్ వాడకం వల్ల కలిగే సమస్యల గురించి ఒట్టన్ తుల్లాల్ ద్వారా తెలియజేశాను." అని జయరాజ్ తెలిపారు.

ఒట్టన్ తుల్లాల్ ద్వారా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని జయరాజ్ ఏడేళ్ల క్రితం ఎర్నాకులం జిల్లాలోని కాలేజీ స్టూడెంట్స్ లక్ష్యంగా ప్రారంభించారు. కానీ నేడు, ఈ అవగాహన కార్యక్రమాన్ని పాఠశాలలు సహా అన్ని వేదికల్లో ప్రదర్శిస్తున్నారు. 20 నిమిషాల ఈ నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటోంది. తరువాత అదే వస్త్రదారణతో 20 నిమిషాలపాటు ఎవేరెనెస్ క్లాస్ ఉంటుంది. సాధారణ దుస్తులు లేదా యూనిఫామ్‌లో తరగతులను బోధించడం కంటే ఈ పద్ధతి చాలా ప్రభావవంతంగా ఉంటుందని జయరాజ్ చెప్పారు.

జయరాజ్‌కు ఒట్టన్ తుల్లాల్ ప్రదర్శన ద్వారా మర్చిపోలేని అనుభవాలు కూడా ఉన్నాయి. ఒక పాఠశాలలో ఒట్టన్ తుల్లాల్ ప్రదర్శన ఇచ్చిన తర్వాత ఓ అమ్మాయి వెక్కివెక్కి ఏడ్చింది. ఆ తర్వాత టీచర్స్ ఆ అమ్మాయితో మాట్లాడగా, తనను ఓ బంధువు కొన్నేళ్లుగా లైంగికంగా వేధిస్తున్నాడని చెప్పింది. ఆ తర్వాత పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అలాగే ఓసారి మాదకద్రవ్య పునరావాస కేంద్రంలో ప్రదర్శన చూడటానికి వచ్చిన ఇద్దరు యువకులు కన్నీళ్లు పెట్టుకున్న మరో సందర్భాన్ని జయరాజ్ గుర్తుచేసుకున్నారు. వారు డ్రగ్స్ కు బానిసవ్వడం వల్ల తమ జీవితంలో ఎదుర్కొన్న భయానక పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. మళ్లీ ఎప్పటికీ డ్రగ్స్ జోలికి వెళ్లమని ప్రమాణం చేశారు.

జయరాజ్ ప్రతి దశతో తన ప్రదర్శనను మరింత మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తారు. ఒట్టన్ తుల్లాన్ ప్రదర్శించినందుకు ఎటువంటి డబ్బులు తీసుకోవట్లేదు. తనకు తానే మేకప్ వేసుకుంటారు. తన ఉన్నతాధికారులు, సహచరులు అందించే మద్దతుతో తాను ఈ ప్రదర్శన చేయగలుగుతున్నానని జయరాజ్ చెప్పారు.

డ్రగ్స్‌కు వ్యసనానికి వ్యతిరేకంగా జయరాజ్ ఒట్టన్ తుల్లాల్ ప్రదర్శనకు ప్రజల నుంచి గొప్ప స్పందన వస్తోందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయప్రకాశ్ తెలిపారు. ఈ కార్యకలాపానికి జయరాజ్‌కు ఎక్సైజ్ శాఖ సంపూర్ణ మద్దతు అందిస్తోందన్నారు. మరోవైపు, ఒట్టన్ తుల్లాల్ ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జయరాజ్ చేస్తున్న అవగాహన ప్రచారం చాలా ప్రభావవంతంగా ఉందని మహిళా సివిల్ ఎక్సైజ్ అధికారిణి రంగీలా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం అన్ని వయసుల వారికి మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని అందించడానికి కూడా సహాయపడుతుందని అన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 30 అక్టోబర్ 2025

## ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్‌కు లంచం

## ఏసీబీకి చిక్కిన లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రభు లాల్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)నగరంలో ఓ అవినీతి అధికారి, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కొత్త విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసేందుకు రూ.6,000 లంచం తీసుకుంటుండగా విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట్‌లోని సహాయక ఇంజనీర్ (ఆపరేషన్స్) కార్యాలయంలో ప్రభు లాల్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఒక ప్రైవేట్ కళాశాల ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌కు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్, కొత్త మీటర్లు ఏర్పాటు చేశారు. వీటికి సర్వీస్ నంబర్లు కేటాయించేందుకు ప్రభు లాల్, ఫిర్యాదుదారుడి నుంచి రూ.6,000 లంచంగా డిమాండ్ చేశాడు.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు, బుధవారం ఫిర్యాదుదారుడి నుంచి ప్రభు లాల్ లంచం డబ్బులు తీసుకుంటుండగా, ముందుగా వేసిన పథకం ప్రకారం అధికారులు అతడిని పట్టుకున్నారు. రసాయన పరీక్షల్లో అతని చేతులు గులాబీ రంగులోకి మారడంతో లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. లంచం డబ్బును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. వాట్సాప్ (9440446106) లేదా ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## జలమండలి విజిలెన్స్ విభాగంలో

# అధికారుల, సిబ్బంది కొరత

**- నగర నీటి భద్రత - సేవలపై ప్రభావం**
**- " విజిలెన్స్ అధికారులు లేక అవినీతిదే రాజ్యం**
**-కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాలపై విజిలెన్స్ నజర్ లేకపాయే**
**-మ్యాన్ హెూల్స్, పైప్ లైన్, ట్యాంకర్లలో భారీగా అవినీతి**
**-ఎటు సరిపోని విజిలెన్స్ సిబ్బందితో అధికారులకు తిప్పలు**
**-4 డిఎస్పీలు, 6 సిఐలు, 12 మంది ఎస్ఐలు, 500 వరకు సిబ్బంది ఉంటేనే సాధ్యం**
**-అధికారులు,సిబ్బంది లేని విజిలెన్స్ విభాగం ఎందుకు.?**

**ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నీటి సరఫరా,మురుగు వ్యవస్థ,ప్రజా వనరుల రక్షణలో కీలకపాత్ర పోషించే "హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు" లో విజిలెన్స్ విభాగం నందు అధికారుల, సిబ్బంది కొరత చాలా తీవ్రంగా ఉంది. ప్రస్తుతం ఉన్న అధికారుల, సిబ్బంది సంఖ్య నగర అవసరాలకు ఏమాత్రం సరిపోని స్థాయిలో ఉందని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత తక్కువ మందితో విజిలెన్స్ విభాగం ఎలా విధులు నిర్వహిస్తుందో సంస్థ ఎండికి, ముఖ్యమంత్రి కే తెలియాలి. కొద్దిపాటి సిబ్బందితో అవినీతిని అక్రమాలను ఎలా కట్టడి చేస్తారో అన్నదానిపై ఇప్పటివరకు ఆలోచన రాకపోవడం విడ్డూరంగా మారింది.

**అధికంగా విస్తరిస్తూ ఔటర్ రింగ్ రోడ్డును కలుపుకొని..**

ఘట్కేసర్%-%శంషాబాద్, నార్సింగి%-%హయత్‌నగర్ వరకు జలమండలి సేవలను విస్తరించిన విశాలమైన పరిధిలో విజిలెన్స్ విభాగం నందు అధికారులను సిబ్బందిని విస్తరించక పోతే ఎలా.? జలమండలిలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను మరి ఎవరి కట్టడి చేస్తారు.? సిబ్బంది, అధికారులు లేకపోవడంతో జలమండలిలో అవినీతి అక్రమాలు భారీగా జరుగుతున్నయన్నది బహిరంగ రహస్యమే. అయిన ప్రభుత్వం దీనిపై దృష్టి సాధించకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని చెబుతున్న ప్రభుత్వం మరి విజిలెన్స్ అధికారులను సిబ్బందిని పెంచకుండా ఎలా కట్టడి చేస్తారో వాళ్లకే తెలియాలి. జలమండలి విజిలెన్స్ విభాగం వద్ద ప్రస్తుతం ఉన్న సిబ్బంది సంఖ్య అత్యంత తక్కువ. వివరాల ప్రకారం, ఈ విస్తారమైన ప్రాంతంలో ఒక డీఎస్పీ, ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఒక కానిస్టేబుల్, కేవలం 16 మంది హెూం గార్డులు మాత్రమే ఉన్నారు.అందులోనూ వారిలో ఇద్దరు కార్యాలయ సందర్శకుల పర్యవేక్షణకు, కోదండపూర్,గండిపేట, హిమాయత్ నగర్ రిజర్వాయర్ల వద్ద ఇద్దరు చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. అంటే, నగరంలోని మొత్తం వాటర్ బోర్డు పరిధిలో కేవలం 10 మంది హెూం గార్డులు మాత్రమే ప్రత్యక్షంగా ఫీల్డ్ పర్యవేక్షణ చేపడుతున్నారు.ఇంత విస్తారమైన మెట్రోపాలిటన్ పరిధిలో ఇంత తక్కువ సిబ్బందితో దొంగ కనెక్షన్లు,అక్రమ వాటర్ మీటర్లు,నీటి వృథా,మురుగు లీకేజీలు,మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులు వంటి అనేక అంశాలను పర్యవేక్షించడం అసాధ్యమని అధికారులు కూడా మౌనంగానే అంగీకరిస్తున్నారు. మరి దీనిపై ప్రభుత్వం ఎందుకు దృష్టి సారించడం లేదని మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులోనే కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్న విషయం సంస్థ ఎండికి ప్రభుత్వానికి తెలియదా మరి తెలిసి ఎందుకు నియంత్రించలేక పోతున్నారు. మరి విజిలెన్స్ విభాగాన్ని ఎందుకు బలోపేతం చేయడం లేదు.

**కాంట్రాక్టర్ల అవినీతి విజిలెన్స్ కళ్లకు అందని అక్రమాలు..**

జలమండలి పరిధిలో 400 నుండి దాదాపు 1000 మంది వరకు కాంట్రాక్టర్లు వివిధ పనులు నిర్వహిస్తున్నారని అంచనా. అయితే, ఈ కాంట్రాక్టర్ల పూర్తి వివరాలు విజిలెన్స్ అధికారుల వద్ద లేవు. దీనివల్ల ఎక్కడ పైప్ లైన్, మాన్‌హెూల్స్ పనులు జరుగుతున్నాయి మరమ్మత్తులు చేస్తున్నారు. ఎక్కడ అక్రమ కనెక్షన్లు జరుగుతున్నాయి, ఎక్కడ నీటి లీకేజీలు జరుగుతున్నాయి అనే అంశాలను ఫీల్డ్ స్థాయిలో గుర్తించడం కష్టసాధ్యమవుతోంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు తరచుగా నీటి సరఫరా అంతరాయం,మురుగు లీకేజీలు, ట్యాంకర్ల నీటి సరఫరా లో అవినీతి, దొంగ మీటర్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ విజిలెన్స్ విభాగానికి తగిన మానవ వనరులు లేకపోవడంతో సమస్యలను గుర్తించిన తీర్చలేక పోతున్నారు అక్రమాలపై ఉక్కు పాదం మోపలేకపోతున్నారు.

**స్థానిక మేనేజర్లు, డీజీఎంలు బాధ్యత వహించాలి..**

నిపుణులు చెబుతున్నదేమిటంటే, ప్రస్తుతం ఉన్న విజిలెన్స్ సిబ్బందితో నగర మొత్తం పర్యవేక్షణ సాధ్యం కాకపోవడంతో, స్థానిక జలమండలి మేనేజర్లు, డిజిఎంలు కూడా ఫీల్డ్ స్థాయిలో నిఘా బాధ్యతలు పంచుకోవాలి. వారు తమ పరిధిలోని రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు,లీకేజీ లు, మ్యాన్ హెూల్స్ మరమ్మత్తులు, సక్రమంగా సాగని ట్యాంకర్ల నీటి సరఫరా, అక్రమ కనెక్షన్లపై క్రమంగా విజిలెన్స్ బృందానికి సమాచారం అందిస్తేనే నియంత్రణ సాధ్యమవుతుంది. అయితే మేనేజర్లు డీజీఎంలు కాంట్రాక్టర్లతో చేతులు కలిపి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు విజిలెన్స్ అధికారులు సిబ్బంది లేకపోవడంతో వీళ్లకు కాసుల పంట పండుతోంది.

**ప్రభుత్వ ప్రత్యేక చొరవ చాలా అవసరం..**

మెట్రో నగరం హైదరాబాద్ పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న నీటి అవసరాలు, పాతబడిన నీటి మౌలిక సదుపాయాల దృష్ట్యా విజిలెన్స్ విభాగం బలోపేతం చేయడం అత్యవసరం అయింది. కిలోమీటర్ల పరిధిలో కేవలం 16 మంది సిబ్బందితో పర్యవేక్షణ సాధ్యమా.? అని నగర వాసులు ప్రశ్నిస్తున్నారు. జలమండలి పరిధిలో సమర్థవంతమైన పర్యవేక్షణ, పారదర్శకత సాధించాలంటే, తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్య తీసుకొని యుద్ధప్రాతిపదికన అదనపు విజిలెన్స్ అధికారులను సిబ్బందిని కేటాయించాలని పౌర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ప్రజల అంచనా ప్రకారం..**

కనీసం ప్రతి జోన్‌కు ఒక ఇన్‌స్పెక్టర్, ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 5 కానిస్టేబులు, 20 నుండి 25 మంది హెూం గార్డులు ఉంటేనే పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం అవుతుంది.జలమండలి విజిలెన్స్ విభాగం సిబ్బంది కొరత నగర నీటి భద్రతకు పెద్ద సవాలుగా మారింది. అక్రమ కనెక్షన్లు, దొంగ మీటర్లు, మేన్ హెూల్స్ మరమ్మతులు, మురుగు లీకేజీలను అదుపు చేయాలంటే మానవ వనరులు పెంపు తప్పనిసరి. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటేనే నగర ప్రజలకు నాణ్యమైన సేవలు అందే అవకాశం ఉంది. లేకపోతే ఇలాగే గుంపులో గోవిందం అన్నట్లుగా సాగుతోంది.

## నిజాంపేటలో కబ్జాకు గురైన పార్కులకు విముక్తి

### రూ.39 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలో కబ్జాకు గురైన రెండు ప్రభుత్వ పార్కులను హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బుధవారం చర్యలు చేపట్టి, సుమారు రూ.39 కోట్ల విలువైన 2,600 గజాల స్థలాన్ని కాపాడారు. వివరాల్లోకి వెళితే, నిజాంపేటలోని బృందావన్ కాలనీలో 2,300 గజాల పార్కు, కౌశల్యా కాలనీలోని 300 గజాల 'బనియన్ ట్రీ పార్కు' కొంతకాలంగా ఆక్రమణలో ఉన్నాయి. కబ్జాదారులు పార్కు ప్రహరీని కూల్చివేసి, పిల్లల ఆటవస్తువులను ధ్వంసం చేసి, పార్కు బోర్డులను తొలగించారు. సర్వే నంబర్ 93లోని ఈ పార్కు స్థలాన్ని, సర్వే నంబర్ 94కు చెందినదిగా తప్పుగా చూపిస్తూ కబ్జాకు పాల్పడ్డారు.దీనిపై బృందావన్ కాలనీ వాసులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. ఈ భూములు పార్కులకే చెందినవని నిర్ధారించుకున్న తర్వాత ఆక్రమణలను తొలగించి, స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. పార్కులను కాపాడినట్లు సూచిస్తూ అధికారిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. తమ పార్కు స్థలాలు తిరిగి దక్కడంతో బృందావన్ కాలనీ వాసులు, చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు. 'థ్యాంక్యూ హైడ్రా' అంటూ ప్లకార్డులు ప్రదర్శించి, ప్రభుత్వానికి, హైడ్రా అధికారులకు అనుకూలంగా నినాదాలు చేశారు. తమ ఫిర్యాదుపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. నగరంలో చెరువులు, పార్కులు, ఇతర ప్రభుత్వ భూముల పరిరక్షణకు హైడ్రా 2024 నుంచి ఆక్రమణల తొలగింపు చర్యలను ముమ్మరం చేసిన విషయం తెలిసిందే.

## నల్లగండ్ల హుడా లేఔట్ లో

# 7 అంతస్తుల భారీ అక్రమ నిర్మాణం

**-ఫిర్యాదు చేసిన పట్టించుకోని శేర్లింగంపల్లి సర్కిల్ అధికారులు**
**-అవినీతి అక్రమాలకు సై**
**అంటే మరి నిబంధనలు ఎందుకు.?**
**నోటీసులు ఇచ్చేది లేదు, కూచివేతలు చేసేది లేదు, ఓన్లీ లంచాలు**



శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి పరిధిలో అధికారుల అవినీతి తాండవిస్తోంది అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. నల్లగండ్ల హుడా లేఔట్‌లో అనుమతి మూడు అంతస్తులకే తీసుకొని ఏకంగా ఏడు అంతస్తులు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకుని మౌనంగా ఉండడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్రికలో కథనాలు వస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం 'మౌనసాధన'లోనే ఉండడం విమర్శలకు తావిస్తోంది అధికారులకు భారీ స్థాయిలో లంచాలు అందయని అందుకోసమే 7 అంతస్తులు కడుతున్న అటువైపు చూస్తాలేరని స్థానికులు మండిపడుతున్నారు.

"నోటీసులు ఇచ్చాం" అన్న సాకుతో బాధ్యత తప్పించుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ధోరణిపై స్థానికుల్లో ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి అధికారులు లంచాల దాహానికి ఏం చేయాలో అర్థం కావడం లేదు ప్రభుత్వ నియమ నిబంధనాలను అమ్ముకొంటూ అధికారులు ప్రభుత్వానికి ఎసరు పెట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. లంచాలు తీసుకొని అధికారుల 'గ్రీన్ సిగ్నల్'తోనే పనులు పగలు%-%రాత్రి సాగుతున్నాయంటూ అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

టౌన్ ప్లానింగ్ కూల్చివేత చేయాల్సిందే నని కూల్ సైలెన్స్ చూపుతుండటమే చర్చనీయాంశంగా మారింది.ఈ భవనానికి వెనుక ఉన్నవారు పలుకుబడి ఉన్నవారు అని మున్సిపల్ రూల్స్ నీ టౌన్ ప్లానింగ్ అధికారులు వాళ్లకు అమ్మేశారా అంటూ స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. తెలిసినా అధికార దస్త్రాల్లో వారి పేర్లు ఎక్కడా కనిపించకపోవడం ఆశ్చర్యం.'ప్రభావశీలుల ప్రాజెక్ట్' ట్యాగ్ పడగానే ఫైల్ కదలకపోవడం లాభం కోసం మౌనం అనిపిస్తోంది.భాగ్యనగరంలో ఇలాంటి అక్రమ కట్టడాలు అదుపు లేకుండా కొనసాగితే, రేపు ప్రతి కాలనీ 'మినీ బంజారాహిల్స్' అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భవన నిర్మాణ నిబంధనలు, సురక్షా ప్రమాణాలు అన్నీ గాలికి వదిలేస్తే ప్రజల ప్రాణాలకే ముప్పు తప్పదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజలు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు...**

గ్రేటర్ హైదరాబాద్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఎలాంటి చరణం లేదు. డిప్యూటీ,జోనల్ కమిషనర్లు సైతం లంచాలకు అమ్ముడుపోయారా అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉన్నత అధికారులే లంచాలకు ఆశపడి అమ్ముడుపోతే ఇక ప్రభుత్వ నియమ నిబంధనలు ఎవరు పాటిస్తారని అలాంటప్పుడు మున్సిపల్ చట్టం ఎత్తివేస్తే సరిపోతుంది కదా అంటూ ప్రభుత్వానికి ప్రజలు సూచిస్తున్నారు. చైన్ మెన్ సెక్షన్ ఆఫీసర్ ఎసిపి లకు ఇంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఏడు అంతస్తుల అక్రమ నిర్మాణం కనిపించడం లేదా లేక లంచాలు తీసుకొని చూడలేకపోతున్నారా అంటూ స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు.

**అనుమతి 3 కట్టేది 7, చర్యలు ఏవి.?**

ఫైల్‌లో మాత్రం మూడు అంతస్తులే ఇదే జిహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం 'ప్లానింగ్'. ఇలా టౌన్ ప్లానింగ్ అధికారుల ప్లానింగ్ లు కొత్త కొత్తగా ఉంటాయి అక్రమాలను ఎలా కొనసాగించాలో వాళ్లకు మంచి ప్లానింగ్ ఉంటుంది అందుకోసమే అక్రమ నిర్మాణాలకు వాళ్ల సహకారం అంతా ఇంతా కాదు ఒక్కొక్క సెక్షన్ ఆఫీసర్ ఏసీపీలో వందల కోట్లకు పడగలెత్తారు అనడంలో అతిశయోక్తి లేదు అక్రమ నిర్మాణాలే వీళ్లకు ప్రధాన అక్రమ సంపాదనగా మారింది ఒక్కొక్క అధికారి నెలకు లక్షలలో కోట్లలో కూడా సంపాదిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో మళ్లీ ఎండిపోతున్న వేప చెట్లు

**-సర్వరోగ నివారిణి'కి ఏమైంది.?**
**-కరోనా కు ముందు ఎండిపోయిన వేప చెట్లు మళ్లీ ఇప్పుడు**
**-వేపచెట్లు ఎండిపోవడంతో ప్రజలలో పెరుగుతున్న ఆందోళన**
**-"వేపచెట్లకు మళ్లీ ఫంగస్ బెడద - ఉమ్మడి మహబూబ్ నగర్, సూర్యాపేట, హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలతో దాదాపు తెలంగాణ వ్యాప్తంగా చాలావరకు ఎండిపోతున్న చెట్లు - వేప చెట్లకు ఎండుకొమ్మ తెగులు వచ్చిందంటున్న నిపుణలు"**

హైదరాబాద్(ప్రశ్న న్యూస్)ఎన్నో ఔషధ గుణాలున్న వేపచెట్లకు మళ్లీ తెగులు వచ్చింది. తెలుగునాట ఇప్పుడిది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. మనందరి చిరకాల నేస్తం వేపవృక్షాలకి ఎందుకీ కష్టం వచ్చింది.? ప్రకృతి, పచ్చదనం, పర్యావరణహితంలో అత్యంత మేలు చేయడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. ఎన్నో రకాలైన పోషకాలు కలిగి శతాబ్దాలుగా ప్రజల అనేక అవసరాలకు పెద్దదిక్కుగా వేపచెట్లు నిలుస్తున్నాయి. తన పరిధి ఉన్నంత మేర ఆహ్లాదకర వాతావరణాన్ని పంచే ఈ వృక్షం ఉన్నట్టుండి ఎందుకు ప్రమాదంలో పడింది.? ఎండుతున్న కొమ్మలు దేనికి సంకేతం.? అరిష్టమా.? పర్యావరణ వైపరిత్యమా.? లక్షలాది వేపచెట్లు ఎండుకొమ్మలతో దర్శనమిస్తుండడంతో ఇలాంటి ఎన్నో ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

**వేపచెట్లు ఎండిపోతున్నాయ్..**

గాలిలో పొల్యూషన్ ధికంగా కావడంతోఔషధాల గనిగా వ్యవహరించే వేపచెట్టుకు ఆపదొచ్చింది. ఉమ్మడి మహబూబ్‌నగర్, సూర్యాపేట, హైదరాబాద్ రంగారెడ్డి, తెలంగాణలోని చాలా జిల్లాల్లోని పలు గ్రామాల్లో చాలా చోట్ల చెట్లకు ఫంగస్ సోకడంతో ఎండిపోతున్నాయి. నాలుగేళ్ల క్రితం ఇలాంటి పరిస్థితి చూసిన గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇప్పుడు మళ్లీ చెట్లు ఎండిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మాములు వృక్షాలైతే గాలిపాటుకు ఏదో అయిందని అనుకోవచ్చు. కానీ వేపచెట్ల విషయంలో అలా అనుకోవడానికి లేదు. చీడపీడలకు విరుగుడుగా ఎంతగానో ఉపయోగపడే చెట్లు ఇలా ఎందుకు తెగుళ్ల బారిన పడుతున్నాయి.? శీతాకాలానికి పచ్చగా కళకళలాడాల్సిన ఈ చెట్లు లేతకొమ్మలు ఎందుకు ఎండు ముఖం పడుతున్నాయి?

**కొమ్మ ఎండు తెగులు లక్షణాలేనా.?**

చిగురాకుల నుంచి ఎండిపోవడం మొదలుకొని క్రమంగా ఆకులు, కొమ్మలకు విస్తరిస్తుంది. దీనిని కొమ్మ ఎండు తెగులు అని పిలుస్తారని, ఇది చెట్టుకే ముప్పుగా వాటిల్లుతుందని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. కరోనాకు ముందు ఇలాగే వేపచెట్టు ఎండిపోయి కనిపించింది తర్వాత కరోనా వ్యాధి ప్రపంచాన్ని భయపెట్టింది. మళ్లీ ఇప్పుడు వేప చెట్టు ఎండిపోవడంపై ప్రజలలో ఆందోళన నెలకొంది. అధిక వర్షాలు, ఉష్ణోగ్రతలతో ఈ తెగులు సోకుతుందని తెలిపారు. సీజన్ పూర్తయితే చెట్లు మళ్లీ పూర్వస్థితికి చేరుకుంటాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ఈ తెగులు నుంచి చెట్లను కాపాడటం ఎలా అనే అంశాన్ని వారు వివరించారు. ఎండు తెగులును సూక్ష్మంగా పరిశీలించినట్లయితే వాటిపై శిలీంధ్రాలు వదిలిన బీజాలు గమనించవచ్చు. గతంలో ఎండుతెగులు అధికంగా సోకిన వేపచెట్ల భాగాల్లో ఇవి పేరుకుపోయి మళ్లీ ఇప్పుడు వ్యాప్తి చెందుతున్నట్లుగా అంచనా వేశారు. ఫామోస్పిస్ అజాడిరక్టే, ఫ్యూసారియమ్ అనే పేరు గల రెండు శిలీంధ్రాలు వేపచెట్లను నాశనం చేస్తున్నట్లుగా గుర్తించారు. ఇవి అధికంగా వ్యాపించిన చెట్లు ఎండిపోయి చివరికి కొన్నిచోట్ల చనిపోయే స్థితికి చేరకుంటున్నాయి.

**నివారణ మార్గలు..**

లీటర్ నీటిలో గ్రాము కార్బండిజమ్‌ను కలిపి చెట్టుకు పిచికారీ చేయాలని లేదా లీటర్ నీటిలో 2 గ్రాముల కార్బండిజమ్ ప్లస్ మాంకోజెమ్ కలిపి పిచికారీ చేయొచ్చని పాలెం కేవీకే శాస్త్రవేత్త శంకర్ వెల్లడించారు. చెట్టు మొదట పెద్దపాదులు చేసి 50 లీటర్ల నీటిలో 50 గ్రాముల కార్బండిజమ్ కలిపి వేర్ల కుదుళ్ల వరకు ఇంకేవిధంగా పోయాలని సూచించారు.



**మరో మార్గం..**

ఎండుతెగులు సోకిన చెట్ల కాండం, కొమ్మలపై రంధ్రాలున్నయితే వాటిలో లీటరు నీటిలో 0.2 గ్రాముల థయామిథాక్సమ్ లేదా ఎసిటమాప్రిడ్‌ను కలిపి పోయాలి. తెగులు సోకిన చెట్లపై నీరు వేగంగా చల్లినట్లయితే శిలీంధ్రాలు రాలిపోతాయి. చెట్లవేర్లకు తగిన నీరు పెట్టడం అవసరం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588